# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 16, అక్టోబర్ 2023 | 16 పేజీలు




## కేసీఆర్ చేతుల మీదుగా బి పామ్ అందుకున్న కేటీఆర్

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్ చేతుల మీదుగా సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బి పామ్ అందుకున్నారు. ఆదివారం ప్రగతి భవన్‌లో కేటిఆర్ తాత, నాయనమ్మ రాఘవరావు - వెంకటమ్మల ఫొటో దగ్గర బి పామ్‌ను కేసీఆర్ కేటిఆర్‌కు అందజేశారు.

# సిఎం కేసిఆర్‌ను ఓడించడమే నా లక్ష్యం

2 లో..



## తెలంగాణ ప్రజలు ఇక మోసపోకూడదు

### బహిరంగ సభావేదిక ఏర్పాటన్లు పరిశీలించిన బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని వర్గాల ప్రజలు, అన్ని విధాల బలోపేతం అయి, సామాజిక తెలంగాణగా దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అనుకున్నాం.. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మాత్రమే 10ఏళ్లలో బాగుపడింది. ప్రజలకు ఒరిగింది ఏమిలేదు.. ఇప్పుడు తెలంగాణ ప్రజలు మోసపోకుండా ఆవినీతి పాలనను అంతమొందించి, కేసిఆర్‌ను ఓడించడమే నా లక్ష్యమని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిలు జమ్మికుంటలో జరపతలపెట్టిన జనగర్జన సభ వేదిక ఏర్పాట్లను పరిశీలించడానికి ఈటల రాజేందర్ వచ్చిన సందర్బంగా విలేకరులతో వాడి వేడిగా మాట్లాడారు.

2 లో..

### కొండగట్టుకు రాహుల్, ప్రియాంక

# పర్యటన రద్దు

**అనూహ్యంగా మారిన రూట్ మ్యాప్**





2లో...

**మల్యాల, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కొండగట్టు అంజన్న దర్శనం అనూహ్యంగా రూట్ మ్యాప్ మారిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 18న జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు నుండి ప్రారంభం కానున్న బస్సు యాత్ర రద్దయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈనెల 18న రాహుల్, ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించేందుకు మొట్టమొదటిగా కోరిన కోరికలను తీర్చే కొండగట్టు అంజన్న ఆలయం నుండి మొదలు పెట్టేందుకు రంగం చేసినప్పటికి భద్రత కారణాల దృష్ట్యా రాహుల్ పర్యటన కొండగట్టు నుండి కాకుండా ములుగు నుండి ప్రారంభించేందుకు రూట్ మ్యాప్ మర్చినట్లు తెలిసింది.

### వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండే

# ఓటు హక్కు వినియోగం



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకొనుటకు నిబంధనల మేరకు ఎన్నికల కమీషన్ అనుమతించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.

### పేరుకే క్రీడా ప్రాంగణాలు

# లక్షల రూపాయల నిధులు వృథా




**బోర్డులు తప్ప గ్రౌండ్‌లు, ఆటవస్తువులు లేవు**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** క్రీడలను ప్రోత్సాహించి టాలెంట్ ఉన్న ప్లేయర్లను పైకి తేవాలని లక్ష్యంతో అన్ని గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రతి వార్డులో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ప్రాజెక్టు చేపట్టారు. ఒక ఎకరం విస్తీర్ణంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, అందులో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులు, లాంగ్ జంప్ పిట్లతో పాటు వ్యాయమ పరికరాలు ఏర్పాటు చేయాలని గైడ్‌లైన్స్‌లో పేర్కొన్నారు. ఎంపిక చేసిన స్థలం చుట్టూ ఫెన్సింగ్ మాదిరిగా కానుగు, వెదురు, తంగేడు మొదలగు చెట్లు పెంచాలని నిర్ణయించారు.

2 లో..

# సిఎం కేసిఆర్‌ను ఓడించడమే నా లక్ష్యం

మొదటి పేజి తురువాయి..

హుజురాబాద్ నియోజకవర్గం నుండి తన మీద, కేసిఆర్‌ను గానీ, ఆయన అల్లుడిని గానీ, పోటి చేయాలని తాను సవాల్ విసిరినప్పటికి వారు రాకపోవడంతోనే నేను హుజురాబాద్‌తో పాటు గజ్వేల్ కూడా పోటీచేసి కేసిఆర్‌ను ఓడిస్తానని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అవినీతి పాలనను డబ్బు సంచులను.. మందు సీసాలను.. ఇతర ప్రలోబాలకు ప్రజలు లొంగడం లేదని, భారతీయ జనతా పార్టీ పాలన కోరుకుంటున్నారని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. సోమవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న బిజెపి జనగర్జన సభకు నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, కమాలాపూర్, వీణవంకల ప్రజలు ఇంటికి ఇద్దరు, ముగ్గరు చొప్పున అధిక సంఖ్యలో తరలిరావాలని ఈటల రాజేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. నవంబర్ నెల 30వ తేదిన తెలంగాణ గడ్డమీద ఎన్నికలు జరగబోతున్నాయని ఆ ఎన్నికలకు బిజెపి సర్వసన్నద్ధంగా ఉందని ఆయన తేల్చి చెప్పారు. భారతీయ జనతా పార్టీ గత రెండు సంవత్సరాలుగా నరేంద్రమోడి, జెపి నడ్డా, అమిత్‌షా, ఈ దఫా తెలంగాణ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించాలి.. ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నేషనల్ ఎక్స్‌క్యూటివ్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సికి ంద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో లక్షలాది మంది సమక్షంలో అనౌన్స్ చేయడం జరిగిందని, అప్పటి నుండి నేటి వరకు జిల్లా కమిటీలు, మండల కమిటీలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు, వీటికి అనుబంధంగా ఉన్న మోర్చాలు అన్ని కమిటీలు వేసుకోని,





గ్రామాగ్రామాన ప్రచారం జరుగుతుందని, నియోజకవర్గం స్థాయిలో పార్లమెంట్ స్థాయిలో ఇంచార్జిలు వేసుకుని కలిసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. స్వయంగా కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులు 119 నియోజకవర్గాలకు, 119 శాసనసభ్యులు ఇంచార్జిలుగా పనిచేస్తున్నారన్నారు. చాపకింద నీరులాగా, భారతీయ జనతా పార్టీ గెలుపుకోసం అనేక విధాలుగా కృషి చేసు ్తందన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆర్టిఫిషల్‌గా హైప్ చేసి గెలిపించాలని చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారని, కేసిఆర్‌ను ఓడగొట్టే సత్తా బిజెపికి మాత్రమే ఉందని ఈటల రాజేందర్ అన్నారు. నరేంద్రమోడి, అమిత్‌షా, నడ్డా ఇప్పటికే అనేక సభలు నిర్వహించారని, రేపు జమ్మికుంటలో జరిగే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మహాసభ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుకు శంఖరావం పూరిస్తుందన్నారు. ఈ నియోజకవర్గ నుండి తాను బిజెపి అభ్యర్థిగా బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిచినప్పటికి ఇక్కడ ప్రోటోకాల్ లేకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రేపు జరిగే ఎన్నికలలో గతంలో ఇచ్చిన మెజార్టీ కంటే ప్రజలు ఆశీర్వాదించి, మరింత మెజార్జీ ఇవ్వాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. 20ఏండ్లుగా నన్ను ఆశీర్వాదించిన నా ఆప్తులందరు రేపటి సభకు తరలిరావాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు సుగుణాకర్‌రావు, మాజీ శాసనసభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడి మల్లేష్, కంకణాల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్‌రాజు, శీలం శ్రీనివాస్‌తో పాటు బిజెపి పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండే

# ఓటు హక్కు వినియోగం

మొదటి పేజి తురువాయి..




జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి శాసనసభ నియోజకవర్గాల్లో 6,87,952 మంది ఓటర్లు కాగా, ఇందులో 12,077 మంది వయోవృద్ధులు, 32,342 మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఇలాంటి వారికి ఇంటి వద్ద నుండే ఓటు హక్కు కల్పించడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే 80 ఏళ్లకు పై గల వయోవృద్ధులు, 40 శాతం కన్నా మించి ఉన్న దివ్యాంగులు ఓటరు జాబితాలో ఓటరుగా నమోదైన వారు ఫారం 12డిలో తమ పూర్తి వివరాలను నమోదు చేసి నవంబర్ 7వ తేదిలోగా ఆయా బూత్‌స్థాయి అధికారులకు అందజేయాల్సి ఉంటుందని, అలా ముందస్తుగా ధరఖాస్తు చేసుకున్న వారికే ఇంటివద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటును ఆయా సంబంధిత రిటర్నింగ్ అధికారులు కల్పిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటానని తెలిపిన వారికి పారం 12డి ఇవ్వరని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల సౌకర్యం కోసం ర్యాంపులు, వయోవృద్ధుల కోసం వీల్‌చైర్స్, వాకింగ్ స్టిక్సలతో పాటు అటెండర్‌ను అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఫారం 12 డి ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే వారి వద్దకు ముందురోజే పోలింగ్ అధికారులు, వీడియో గ్రాఫర్, పోలీసులతో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఆయా వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులను కంపార్డుమెంట్‌ను ఏర్పాటు చేస్తారని, సదరు ఓటర్లు రహస్యంగా ఓటు హక్కు వినియోగించుకొని బ్యాలెట్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ అంతా వీడియో కవరేజి చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ మొదటి రోజు ఓటు హక్కు వినియోగించుకోని పక్షంలో మరొకసారి ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తారని, ఇలా రెండు సార్లు మాత్రమే వీలు కల్పించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హతగల వయోవృద్ధులు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టుకు రాహుల్, ప్రియాంక

# పర్యటన రద్దు

మొదటి పేజి తురువాయి..

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని అక్కడే బస్సు యాత్రకు సంబంధించిన వాహనాల పూజలు కూడా జరిపించి అనంతరం కొండగట్టు నుండి జిల్లా కేంద్రమైన జగిత్యాల వరకు రోడ్ షో నిర్వహించేందుకు పార్టీ అధిష్టానం ముఖ్య నేతలు మొదటగా సిద్ధం చేయగా, రాహుల్, ప్రియాంక లకు భద్రత వ్యవహారాల సిబ్బంది, ఇంటలిజెన్స్ నివేదికల సిఫార్సుల మేరకే కొండగట్టు భద్రత కారణాల వల్లనే రద్దు చేసుకుని అదే రోజు ములుగు నుండి నిజామాబాద్ వరకు బస్సు యాత్ర కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలకు తెలిసింది. తెలంగాణలో ప్రచార కార్యక్రమానికి కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న అనంతరమే రాహుల్, ప్రియాంకలు ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టేందుకు భావించినప్పటికి అనుకోని కారణాల వల్ల రద్దు కావడం ఇక్కడి ప్రాంతం కాంగ్రెస్ శ్రేణులు కాస్తా నిరాశకు గురయ్యారు.





## పేరుకే క్రీడా ప్రాంగణాలు

# లక్షల రూపాయల నిధులు వృథా

మొదటి పేజి తురువాయి..

కానీ అధికారులు మాత్రం ఆ గైడ్‌లైన్స్ పట్టించుకోకుండా ఎక్కడ పడితే అక్కడ క్రీడా ప్రాంగణాలకు స్థలాలు కేటాయించారు. ఈ క్రీడా ప్రాంగణాలకు ఎందుకు పనికి రాకుండా మారాయి.

**చెరువు కట్ట, రాళ్ళ రప్పల్లో...** క్రీడ ప్రాంగణాలు చెరువు శిఖాల్లో నిర్మిస్తే మరికొన్ని పొలాలు, కాలువ గట్ల మీద రాళ్ళు, రప్పలు ఉండే స్థలాలు ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా ఖాళీగా ఉంటున్నాయి. టార్గెట్ పూర్తి చేయడానికే ఇలా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారా అనే అనుమానాలు వస్తున్నాయి. మెట్‌పల్లి పట్టణంలో చెరువు శిఖం భూమిలో ఫిల్టర్ బెడ్ వద్ద క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయగా వరా ్షనికి నీళ్ళు వచ్చాయి. ఈ క్రీడా ప్రాంగణం కేవలం బోర్డు ఏర్పాటుకు తప్ప క్రీడలకు పనికి రాకుండా ఉన్నది. బ్రూక్లిన్ స్కూల్ వద్ద క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన ఆధికారుల కేవలం బోర్డును ఏర్పాటు చేసి అందులో ఆట వస్తువులను ఏర్పాటు చేయడం మరిచారు. పట్టణంలో 26 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కానీ వాటిలో క్రీడా పరికరాలు ఏర్పాటు చేయకోవడంతో పాటు క్రీడలకు అనువైన ప్రదేశం ఎంపిక చేయకపోవడంతో అని క్రీడాకారులకు పనికి రాకుండా పోతున్నాయి. అంతే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో గ్రామానికి కిలోమీటరు దూరంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో గుంతలు, రాళ్ళు రప్పలు తప్ప ఆటలు ఆడే పరిస్థితి లేదు. మండలంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. ఎలాంటి మందు చూపు లేకుండా ఇష్టారాజ్యంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. కేవలం పనులు చేసి బిల్లులు పొందాలనే ఆలోచనతో ఇలా చేశారాన్న ఆరోపణలున్నాయి.

**ఎక్కడ చూసిన ఖాళీ బోర్డులే దర్శనం ఇస్తున్నాయి...** పట్టణంతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో బోర్డులు తప్ప వేరే క్రీడా వస్తువులు కనిపించడం లేదు. కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కే ంద్రంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఎలాంటి ఆట వస్తువులు లేవు. ఈ క్రీడా ప్రాంగాణాల్లో ఖో ఖో ఆడుకోవడానికి పోల్స్, లాంగ్ జంప్ కోసం ఇసుక పోసిన గుంత, వ్యాయమాలు చేసుకోవడానికి సింగిల్, డబుల్ బార్లు ఏర్పాటు చేయాలి. కానీ ఏ క్రీడా ప్రాంగణంలో ఇలాంటి ఏర్పాటు లేదు. క్రీడా ప్రాంగణాలుగా ఎంపిక చేసిన స్థలాలు అనువుగా లేకపోవడమే ఇందుకు కారణం. అధికారులు ఇచ్చిన టార్గెట్‌లకు అనుగుణంగా లీడర్లు పెట్టిన ఒత్తిడికి ఊరిలో ఎక్కడో ఉన్న జాగాలను చూపి బోర్డులు ఏర్పాటు చేశారు. ఇవి ఏర్పాటు చేసి సుమారు రెండు మూడు నెలలు కావస్తోంది. ఏ ఒక్క ప్రాంగణంలో ఆటలు ఆడింది లేదు. ఇప్పటికైనా క్రీడా ప్రాంగణాలలో సౌకర్యాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సాహించాలని పలువురు కోరుతున్నారు.



### ప్రజాధనం వృధా : జెట్టి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు

ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నామని గొప్పలు చెబుతుంది. కానీ ఆచరించడం లేదు. కేవలం క్రీడా ప్రాంగణాల ఏర్పాటు పేరుతో డబ్బులు సంపాదించేందుకు పనికి రాని స్థలాలను ఎంపిక చేసి లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. ఉన్నతాధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలు వినియోగంలోకి తేవాలి.



### పరికరాలు ఏర్పాటు చేయాలి : సుంకెట విజయ్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి

పట్టణాలు, గ్రామాల్లో ఎంపిక చేసిన క్రీడా ప్రాంగణాల్లో పరికరాలు, ఆట వస్తువులు ఏర్పాటు చేసి క్రీడాకారులకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.



## ఆలయాన్ని సందర్శించిన జిల్లా న్యాయముర్తులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలో అతిప్రాచీన, ఎంతో విష్టితగల శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని మూడు జిల్లాల ప్రధాన న్యాయముర్తులు ఆదివారం సాయంత్రం సందర్శించారు. సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్‌కు జిల్లాలకు చెందిన ప్రధాన న్యాయముర్తులు ప్రేమలత, హేమంత్‌కుమార్, ప్రతిమలు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోని నిత్యం వెలుగుతున్న నందదీపాన్ని, ఆలయ మూలవిరాట్ విగ్రహాలను సందర్శించి ఆలయ విష్టితను తెలుసుకున్నారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి న్యాయమూర్తులకు తీర్థప్రాదాలు అందచేశారు. ఆలయ పునర్నిర్మాణ కర్త మల్లుగారి నర్సాగౌడ్ ఆలయ విష్టితను న్యాయముర్తులకు వివరించారు.

# కాంగ్రెస్ జగిత్యాల జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాలు ప్రకటన

**జగిత్యాల జీవన్‌రెడ్డి,ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**కోరుట్ల నియోజకవర్గానికి పెండింగ్ పెట్టిన కాంగ్రెస్ అదిష్టానం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజకీయాల్లో అలుపెరుగని ప్రజానాయకుడు,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కాగా 1951 జనవరి 5న పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి రాంచందర్‌రెడ్డి–చంద్రవ్వలకు మొదటి సంతానం జీవన్‌రెడ్డి.జీవన్‌రెడ్డి భార్య అహల్యాదేవి వీరికి ముగ్గురు సంతానం.పెద్ద కుమారుడు రాంచంద్రా రెడ్డి,బాలకృష్ణారెడ్డి,చంద్రకృష్ణారెడ్డి.వెుదట న్యాయవాది వృత్తిలో కొనసాగుతూనే 1977 రాజకీయాల్లోకి వచ్చి 1980 లో మల్యాల సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.1983లో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం 1985లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు.తిరిగి 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. 1994లో ఓటమి పాలైన 1996 ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. 1999,2004లో ఎమ్మెల్యేగా ఎన్నికై రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో రెండుసార్లు రోడ్లు,భవనాల శాఖ మంత్రిగా పనిచేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి కెసిఆర్‌పై కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో రెండుసార్లు కెసిఆర్‌పై పోటీచేసి రెండవసారి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన రాష్ట్ర రాజకీయ చరిత్రలో మంచి గుర్తింపు పొందారు.2014 ఎన్నిక ల్లో కూడా టిఆర్ఎస్ హావా కొనసాగినా జీవన్‌రెడ్డి తనకున్న ప్రజాబలంతో ఉమ్మడి జిల్లాలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.అనంతరం 2018 ఎన్నికల ఓటమి చెందగా అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికై ఎన్నికైనాడు. నియోజకవర్గ అభివృద్దిలో భాగంగా జెఎన్టీయు కళాశాల,కలమడుగు వంతెన,బోర్నపెల్లి వంతెన, మహిళ డిగ్రీ కళాశాలతో పాటు,నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం,రోడ్ల నిర్మాణంతో పాటు,తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి ప్రజల మన్ననలు పొందారు.2019 నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు.తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలనే ధృడ సంకల్పంతోనే ఏ పదవిలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయాలకతీతంగా ప్రజల పక్షాన నిలుస్తున్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజలే తన వారదులుగా పనిచేస్తుంటారు.

### నాటి కుర్చే....నేటికీ....

తన తండ్రి తాటిపర్తి రాంచందర్‌రెడ్డి న్యాయవాదిగా వృత్తిలో ఉన్నప్పుడు చేయించిన కట్టె కుర్చిలోనే నేటికి కూర్చుంటున్నారు.ఎంతో మంది కార్యకర్తలు మంత్రి హోదాలో ఉన్నప్పుడు సోఫా సెట్లు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ తాను నిరాకరించి తన తండ్రి చేయించిన కట్టె కుర్చినే కలర్లు వేయిస్తూ నేటికీ అందులోనే కూర్చుని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నారు.

# బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన సింగల్ విండో చైర్మన్

**- నలుగురు డైరెక్టర్లతో కలిసి కాంగ్రెస్‌లో చేరిన శ్రీగిరి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీకి ముఖ్య నేత, మున్నూరు కాపు సంఘం నాయకుడు, సుల్తానాబాద్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. ఆదివారం నలుగురు బిఆర్ఎస్ డైరెక్టర్లు కూకట్ల ఓదెలు, మేకల రాజయ్య, బండ గోపాల్, పోతారుల కమలమ్మలతో కలిసి మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణా రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గత 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటూ సుల్తానాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా, పదేళ్లుగా సింగల్ విండో చైర్మన్‌గా ప్రజలకు సేవలందిస్తున్న మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుడు శ్రీగిరి శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరడంతో మిగతా సుల్తానాబాద్ బిఆర్ఎస్ మున్నూరు కాపు సంఘం నేతలు కూడా కాంగ్రెస్ గూటికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత కొంత కాలంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో అసంతృప్తిగా ఉన్న శ్రీగిరి శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరడంతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కంగు తిన్నారు. శ్రీనివాస్ చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, విజయ రమణా రావు గెలుపు సులువవుతుందని తెలుస్తోంది. గత పదేళ్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులను అన్ని విధాల సహాయ, సహకారాలు అందించి, సంఘాన్ని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చిన శ్రీగిరి శ్రీనివాస్‌కు సుల్తానాబాద్ సొసైటీ పరిధిలోని రైతులతో సత్సంబంధాలు ఉన్నాయి. ప్రజలతో ఎంతో సౌమ్యుడిగా మెదులుతూ రాజకీయాలలో చతురత కలిగిన శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో



విజయ రమణ రావుకు మరింత బలాన్ని చేకూర్చినట్లు అయ్యింది. త్వరలో మున్నూరు కాపు సంఘం ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లయితే పెద్దపల్లిలో బిఆర్ఎస్ గెలుపు నల్లేరుపై నడకే అని ప్రజలు భావిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాను ఆదివారం విడుదల చేసింది. 55 మంది అభ్యర్థుల జాబితాలో వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్‌ను ఖరారు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్‌ను ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనంద ఉత్సాహంలో మునిగిపోయారు.

# బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ ఆదివారం ప్రజా ఆమోద యోగ్యమైన ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారని బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బాణ సంచా కాల్చి, సంబురాలు జరుపుకున్నారు. నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, బాలరాజ్‌కుమార్, నాయకులు మాదాసు రామ్మూర్తి, పాతపల్లి ఎల్లయ్య, మండ రమేష్, చల్లగురుగుల మొగిలి, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, నూనె శరత్, పిడుగు కుమార్, వడ్డెపల్లి క్రాంత్, గఫూర్, హమీద్, అంజయ్య, కోడి రామకృష్ణ తదితరులున్నారు. అదేవిధంగా రామగుండం కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను ఆధ్వర్యంలో ముస్లిం మహిళలు సంబురాలను జరుపుకున్నారు.

# ప్రవళిక ఆత్మహత్య బిఆర్ఎస్ ప్రభుత్వ హత్యనే

**- ప్రజల ఉసురు తాకుంది**

**- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అభిలాష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాష్ ఆధ్వర్యంలో గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థి ప్రవిక ఆత్మహత్యకు న్యాయం కోరుతూ ఆదివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఒక నోటిఫికేషన్ కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వమని అన్నారు. ప్రవళిక ఆత్మహత్య బిఆర్ఎస్ ప్రభుత్వ హత్యనే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి తప్పక ప్రజల ఉసురు తగులుతుందని అన్నారు. నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని, నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్‌పై ఉద్యమ పోరాట స్ఫూర్తితో పోరాడుతామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, 33వ వార్డు కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, మండల నాయకులు పోసాని మల్లేశం, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ అధ్యక్షులు కోదాటి ప్రశాంత్ రాజ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు శశి, సాయి, ప్రశాంత్, శశిధర్, మణికంఠ, ఆదర్శ్, అనిల్, అజయ్, కోటి, సాయి కుమార్, రమేష్, మహేందర్ తదితరులున్నారు.

# ప్రజల రుణాన్ని తీర్చుకునే అవకాశం కల్పించాలి

**సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

గంభీరావుపేట, ప్రభాతవార్తశ



ఒక్కసారి అవకాశం కల్పించి ప్రజల రుణాన్ని తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో ఇంటింటా తిరిగి తనకు ఓటువేసి భారి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే సకల జనులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన వాడినని గుర్తుచేశారు. తెలంగాణ ప్రకటించిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, గ్రామశాఖ అధ్యక్షులు కొక్కు రాజం, నాయకులు గౌరినేని ప్రసాద్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య, జిల్లా కార్యదర్శి కృష్ణ, సుధాకర్, దేవయ్య, రాజయ్య, ప్రభాకర్, రాజుగౌడ్, బాబాలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మెనిఫెస్టోను ప్రకటించడాన్ని హర్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. మండం కేంద్రంలోని ప్రధాన రహదారిలో టపాసులు పేల్చి కెసిఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, వెంకటి, వ్యవసాయ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు గోగు లింగంయాదవ్, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గంధ్యాడపు రాజు, చేరాల వెంకటస్వామిగౌడ్, కమ్మరి రాజరాం, మహబూబ్‌అలి, రెడ్డిమల్ల రాజనర్సు, బాల్‌శంకర్, వహీద్, అభిలాష్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ది పీపుల్స్ మేనిఫెస్టో

గోదావరిఖని, ప్రభాతవార్త.

అన్ని వర్గాల వారికి మేలు కలిగించే విధంగా సకల జన సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ప్రశంసించారు. నూటికి నూరు శాతం ఇది పీపుల్స్ మేనిఫెస్టోగా ఆయన అభివర్ణించారు. మ్యానిఫెస్టో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సృష్టిస్తుందని, సకల జన సంక్షేమంగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలు తీర్చేలా, రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడేలా మేనిఫెస్టో తీర్చిదిద్దారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలతో ముచ్చటగా మూడోసారి అధికార పీఠం కెసిఆర్‌దేనని తేట తెల్లమైందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభంజనంతో బిఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన పునరుద్ఘాటించారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

పాలకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద నరేష్, బూడిద మనోహర్, హర్ష వర్ధన్, నంది శ్యాం, రమేష్, దుర్గం హరీష్, నారాయణతోపాటు మరో 50 మంది పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి, ఇంజపురి నవీన్, కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ తదితరులున్నారు.

# గొల్లపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బాణసంచా కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో చూస్తే పేద ప్రజలకు,రైతులకు,పెన్షన్ దారులకు, పాత్రికేయులకు ఎంతో ఉపయోగంగా ఉందని గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకలు,కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో వివరలు ఇలా ఉన్నాయి. వికలాంగుల పెన్షన్ రూ.4 వేల నుండి 6 వేలకు,రైతుబంధు పథకం ఎకరానికి రూ.10 వేల నుండి 16 వేల వరకు,అనగా మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12 వేల చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16 వేల ఇస్తారు.అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3 వేలు,అర్హులైన లబ్దిదారులకు, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు రూ.400లకే గ్యాస్ సిలిండర్, జర్నలిస్టులకు ఏ ఆసుపత్రికి వెళ్లినా ఉచిత వైద్యం అందేలా చేస్తారు.ప్రభుత్వం ఆసుపత్రిలో బిల్లులు కడుతుంది కెసిఆర్ ఆరోగ్య రక్ష పేరుతో జర్నలిస్టులకు రూ.15 లక్షల వరకు వైద్యం, అగ్రవర్ణ పేద పిల్లలకు 119 గురుకుల పాఠశాలలు ఏర్పాటు,అసైన్డ్ భూములకు ఆంక్షలను ఎత్తివేసి అమ్మకం హక్కులు కలిగించడం,ఈ మ్యానిఫెస్టో ద్వారా బడుగు బలహీన వర్గాలకు విద్య,వైద్యం,రైతులకు, పాత్రికేయులు కెసిఆర్‌ను గుర్తుంచుకునే విధంగా ఉందని,సిఎం కెసిఆర్‌కి,మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపి,నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొస్కుల జలేంధర్, ఎంపిపి నక్క శంకర్,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ప్యాక్స్ చైర్మన్ చందోళి వెంకటమాధవరావు,ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,ప్యాక్స్ వైస్ చైర్మన్‌లు నవ్వ తిరుపతి,రెవెళ్ల సత్తన్న,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మారంపెల్లి బాబు,చౌటపల్లి తిరుపతి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పట్టణ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎరవేని రమేష్,యూత్ కన్వీనర్ రామచందర్‌రెడ్డి,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో గులాబీ జెండాను ఎగురావేయాలి

**యువజన విభాగం అధ్యక్షుడు జీవన్‌గౌడ్**

కోనరావుపేట,ప్రభాతవార్త



వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి, గులాబీ జెండాను ఎగురా వేయాలని యవజన విభాగం మండలాధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్ కోరారు. ఆదివారం కోనరావుపేట మండలం సుద్దాల, పల్లిమక్త, కనగర్తి గ్రామాలకు చెందిన యువకులతో ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకవచ్చిన సంక్షేమ ఫలాల ఫలితాలను యువత ముందుండి ప్రజల్లోకి తీసకవెళ్లా లన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్‌ను సీఎం చేసే బాధ్యత మన అందరి పై ఉందన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీని గెలిపించుకోని, ఈ ప్రాంత అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ప్రతి పక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొట్లాల్సిన బాద్యత యువత పైనే ఉందన్నారు. సానుభూతి కాకుండా అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ప్రతి పక్షాలను ఎన్నుకుంటే భూ దందాలు, దాడులు ఈప్రాంతాల్లో పెరిగిపోత యాని అన్నారు. ఈ నెల 17న సిరిసిల్లలో జరిగే బహిరంగా సభకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు,ఎంపీటీసీ మమతా మహేష్‌యాదవ్,వైస్ చైర్మన్ మహేష్‌యాదవ్, నాయకులు కచ్చకాయల మహేష్, మాసం సుమన్, నాగేందర్,కిరణ్‌గౌడ్,విష్ణు, అనిల్, మాసం బాబు,ఆలువాల నాగరాజు, నేరేళ్ల సతీష్ గౌడ్, ఉప్పుల ప్రదీప్,సుంకరి పర్శ రాములు, మల్లేశం, సాయి,వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

# కురుమలు రాజకీయంగా చైతన్యం చెందాలి

మల్యాల, ప్రభాత వార్త:



కురుమ సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు రాజకీయంగా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కురుమలను గుర్తించిన వారికే మద్దతు ఇచ్చేందుకు గాను కులస్తులంతా ఏకతాటిపై ఐక్యమత్యంతో ఉండాలని చొప్పదండి నియోజకవర్గం కురుమ సంక్షేమం సంఘం అధ్యక్షులు ఒగ్గు మల్లేశం కోరారు. ఆదివారం మల్యాల మండల కేంద్రంలో కురుమ సంఘంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటుకు గాను వేదికగా రాజకీయ చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని, త్వరలో గంగాధరలో జరగబోయే శంఖారావం భారీసంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అధ్యక్షులు దయ్యాల తిరుపతి, గౌరవ అధ్యక్షులు కడారి ఐలయ్య, ప్రధాన కార్యదర్శి కోరే గట్టయ్య, కార్యదర్శులు మల్లి, కోశాధికారి దానే ఓదెలు పాల్గొన్నారు.

# మల్యాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

మల్యాల, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్‌ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మల్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కొలనూర్‌లో బిఆర్ఎస్ పార్టీ సంబరాలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం కేసీఆర్ ఆదివారం మేనిఫెస్టో విడుదల చేయగా రైతులకు, బడుగు, బలహీన వర్గాలకు కౌలు రైతులకు ఈ మేనిఫెస్టో ద్వారా ప్రజలను ఎంతో అభివృద్ధి దిశగా నడిపించే విధంగా మేనిఫెస్టో ఉందని వారన్నారు. రైతుబంధు ఒక ఎకరానికి 16 వేలు, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులుకు రెండు లక్షల 116, అమ్మాయిలకు బస్సు పాస్ ఫ్రీ, గ్యాస్ సిలిండర్ ధరలో 50 శాతం రాయితీ, ఆసరా పెన్షన్ 3016, 50 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు రెండు వేల పింఛన్, దీంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలతో విడుదల చేసిన సిఎం కేసీఆర్ కి అలాగే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు గ్రామశాఖ అధ్యక్షులు బండారు ఐలయ్య, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనగర్తిలో దుర్గామతా శోభయాత్ర

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో దుర్గామతా శోభయాత్ర ఘనంగా సాగింది. ఆదివారం అమ్మవారి ఊరేగింపును ప్రధాన కూడలి వద్ద నుంచి మండపానికి డప్పు, వైద్యాలతో ఘనంగా ఊరేగింపుగా తీసుకవెళ్లారు. అమ్మవారి ధర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అమ్మవారి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుపాటి భారత, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి,నాయకులు బాపురెడ్డి, దేవరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## టీఎస్ ఆర్టీసీ వంద రోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ జెండావిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసారం వంద రోజల టీఎస్ ఆర్టీసీ పండగ సందర్భంగా డిపో మేనేజర్ విజయమాధురి జెండావిష్కరణ చేసి ప్రారంభించారు. "అభినహి తో కబీ నహి బస్ భరో" అనే కొటేషన్‌తో ఎండీ సజ్జనార్ ఉద్యోగులలో స్ఫూర్తిని నింపడం జరిగిందని ఆమె తెలిపారు. ఉద్యోగులందరికీ వంద రోజుల టీఎస్ ఆర్టీసీ పండుగలో భాగంగా ఎలా 100రోజుల పండగని విజయవంతం చేయాలని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాన్ను రోజుల్లో శబరిమల యాత్రలు, శుభ ముహుర్తాలు, మంచి రోజుల రావడంతో ఆ పండగల సందర్భంగా ఆర్టీసీకి ఆదాయం సమకూర్చుకునే విధంగా ప్రతి ఒక్కరం ఛాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జిపి.సింగ్, ఆఫీస్ సూపరెండెంట్ గంగారాం, మెకానికల్ అసిస్టెంట్ ఫోర్‌మెన్ ఐఆర్‌కె.రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి అండగా సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన క్రికెటర్ మహ్మద్ అలీ ఇది వరకు క్రికెట్ మ్యాచ్‌లు ఆడి మంచి ఆటగానిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇండియన్ 2023క్రికెట్ ఫెడరేషన్ కప్ కలకత్తాలో జరిగే మ్యాచ్‌లకు మహ్మద్ అలీ ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో అతను ఆర్థిక ఇబ్బందులతో మ్యాచ్ ఆడేందుకు కలకత్తా వెళ్లలేని పరిస్థితిలో ఉండగా కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ రూ. 10వేల 5వందలు ఆర్థిక సహాయం చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు అలీ సంజయ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

## భారతీయ ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా గంగాధర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




ఉభయ తెలుగు రాష్ట్రాల ఓబీసీ సమాఖ్య ప్రతినిధుల సదస్సు హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ భవన్ ఖైరతాబాద్‌లో ఆదివారం ఓబీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ 22రాష్ట్రాలలో మొదటి సారి గణనకు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లా భారతీయ ఓబీసీ సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన జవ్వాజి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడిగా సయ్యద్ రసూల్, ప్రధాన కార్యదర్శిగా కొలగాని నరేష్‌లను నియమించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మెన్ వకులభరణం, కృష్ణమోహన్‌రావు, రిటైర్డ్ ఐజి నరసింహా, ఏడబ్ల్యూ జేఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్దండి ముత్యపురాజురెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి బిజెపి ప్రభుత్వం

**- బిజెపిని విమర్శించే నైతికత బిఆర్ఎస్‌కు లేదు**
**- పసుపు బోర్డుకి కృతజ్ఞత తెలుపని విజ్ఞత బిఆర్ఎస్ ప్రభుత్వంది**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.భోగ శ్రావణి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రైతుల పక్షపాతి బిజెపి ప్రభుత్వమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో కమల నిలయంలో ఆదివారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ ఒక పంటకి ఒక ఎకరానికి బిజెపి నుండి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలతో పాటు కిసాన్ సమ్మాన్ యోజన కింద మొత్తం కలిపి 24,632 కోట్ల రూపాయలు రైతులకు సహాయం అందిస్తుందని అన్నారు.కానీ,బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట కేవలం రూ.10 వేలు సహాయం అందించి, సబ్సిడీలన ఎత్తివేసిందని గుర్తు చేశారు.ఎంత వరకు ఇది న్యాయమని చిల్లర రాజకీయాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తు న్నారని,అరచేతిలో వైకుంఠం చూపెడుతున్నారని ఎద్దేవా చేశారు.ఓట్ల కోసం రాజకీయం చేస్తూ రైతుల పేరిట మొసలి కన్నీరు కార్చే విధానాన్ని రైతాంగం గమనిస్తుందని అన్నారు.స్థానిక జగిత్యాల ఎమ్మెల్యే మొన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ఎక్కడ కనిపిం చలేదని,రైతులు గోస పడుతుంటే అటు వైపు ఎందుకూ తొంగి-చూడలేదని,రైతులు దోపిడికి గురైతే ఎందుకు అడ్డుకట్ట వేయలేదని ఆమె ప్రశ్నించారు.రైతుల విషయంలో మీ చిత్తశుద్ధి ఇదేనా..? అనీ మండిపడ్డారు.2017లో మీ పార్టీ అధినాయకుడు కెసిఆర్ ఉచిత ఎరువులు అందిస్తామని పేర్కొన్న హామీని ఎమ్మెల్యే గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు.పసుపు బోర్డు సాధించిన కృతజ్ఞత తెలుపండి.బిఆర్ఎస్ పెద్దల విజ్ఞతకే వదిలేస్తున్నామని రైతుల కళ్లల్లో ఆనందం సంబరాలు మీ ప్రభుత్వ పెద్దలు ఓర్వలేక పోతున్నారు ఎందుకనీ అని ప్రశ్నించారు.షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తే మీకు భూ కబ్జాలు సాధ్యం కాదనే విషయమై రైతుల పొట్టగొడుతున్నారని పేర్కొన్నారు.రైతుల గోస తగిలి బిఆర్ఎస్ నాయకులు నాశనం అవుతారని,బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలని,ఈ సందర్బంగా హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం అదికారంలోకి రాగానే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అరవింద్ మాట ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,జగిత్యాల రూరల్ మండల అద్యక్షుడు నలువాల తిరుపతి,బిజెపి జిల్లా కోశాదికారి సుంకెట దశరథరెడ్డి,జగిత్యాల పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ముద్దం రాము, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శిలు సిరికొండ రాజన్న,ఆముదరాజు,జగిత్యాల రూరల్ యువ మోర్చా అధ్యక్షులు ఎంపిటిసి పూదరి శ్రీనివాస్, కిసాన్ మోర్చా రూరల్ అధ్యక్షులు నరసింహారెడ్డి, రైతు నాయకులు తిరుపతి, గంగారెడ్డి,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మ్యానిఫెస్టో చరిత్రాత్మకం

**జగిత్యాల జెడ్పిచైర్‌పర్సన్**
**దావ వసంతసురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్ ఎన్నికల జనరంజక మ్యానిఫెస్టో ప్రకటించిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు జరిపిన జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందుకు అనుగుణంగానే పార్టీ మ్యానిఫెస్టో ప్రకటించారని పేర్కొన్నారు.మళ్లీ అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డు దారు లకు రూ.5 లక్షల జీవితభీమా,రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ.16 వేలు,వృద్దాప్య పింఛన్ క్రమంగా రూ.2016 నుండి ఐదు సంవత్సరాల్లో 5016, ది వ్యాంగులకు రూ.6016కు పెంచేందుకు కృషి చేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. బడుగు,బలహీనవర్గాలతో పాటు అగ్రవర్ణాల్లో పేదలకు అండగా నిలుస్తామని మ్యానిఫెస్టోలో చేర్చడం చరిత్రాత్మకమన్నారు.పార్టీ ప్రచారంలో భాగంగా ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నార న్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పిటిసి మహేష్,పాక్స్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, సందీప్‌రావు,పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాల ము



కుందం,సర్పంచ్లు ,ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు, మహిళలు,దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# విజ్జన్నకు టికెట్ రావడంతో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ.... పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చింతకుంట విజయ రమణ రావు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడంతో ఓదెల మండలంలో కాకుండా పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అలాగే నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉన్న ప్రతి అంశం ప్రజలకు లాభం చేకూరేలా ఉందని వారన్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయ రమణ రావు ను ప్రకటించడం వలన పార్టీ శ్రేణులతో పాటు ప్రజలలో ఆనందం వ్యక్తం అయిందని ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగిందని అదే విధంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రజలు విజ్జన్న గెలుపు కోసం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొమురయ్య, బోడకుంట శంకరయ్య, గోశిక రెడ్డి రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపతి సదానందం, చింతం కుమారస్వామి, గడిగొప్పుల సంతోష్, నాగపురి రవి, గొర్ల శ్రీనివాస్, మెలుగు సంతోష్, తాళ్ళపల్లి సునీల్, రాచర్ల రాకేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల సందర్భంగా సంబరాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంట మైపాడు ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఎమ్మెల్యే, సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంట మైపాల్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్‌లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, రైతు సమన్వయ సభ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



# చల్‌గల్‌లో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



చల్‌గల్ గ్రామంలో ఆదివారం అభయ చారిటబుల్ ట్రస్ట్ వారి అభయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరంలో డాక్టర్ తిరుపతిచే సీజనల్ వ్యాధ్యులకు గాను ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ శిబిరంలో 200 మందికి పైగా ఈ సేవలను వినియోగించడం జరిగింది.సుమారు 50 వేల విలువగల మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినటువంటి అభయ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కప్పల శ్రీకాంత్,సామ సునీల్,గుడికందుల మహేష్,సామ ఉమాపతి,పాలకుర్తి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండలంలోని కేశవపట్నం గ్రామ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా చిన్ననాటి స్నేహితులు... ఒకే చోట చదువుకోగా పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరికొంత మంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986 – 87 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సత్యనారాయణ, రామస్వామి, అన్వర్, వెంకట్, నర్సయ్య, రాజేందర్, నాగేశ్వర్ రావులను శాలువాతో ఘనంగా సన్మానించారు. 90 మంది పూర్వ విద్యాలందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నంబర్ లో తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరిచిన ఎమ్మెల్యేను ఇంటికి పంపాలి

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు**

ఎలిగేడు, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే అభివృద్ధిని మరిచి ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నందున రాబోఏ ఎన్నికల్లో ఇంటికి పంపాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం పల్లె పల్లెకు కాంగ్రెస్ ఇంటింటికి విజ్ఞన్న కార్యక్రమంలో భాగంగా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్ట అభ్యర్థిని బలపరచాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీ తిలో కూరుకు పోయందని నీళ్లు నిధులు నియామకాలనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో నీళ్లు దోపిడి నిధుల దోపిడీ నియామకాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. రైతుబంధు పథకము భూస్వాములకు లబ్ధి చెందే అందుకే ప్రభుత్వం అమలు చేస్తుందని దాని ద్వారా బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 400కు గ్యాస్, విద్యుత్, పెన్షన్లు 4000, సొంతింటి కల నెరవేరేందుకు ఐదు లక్షల నగదు మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం లాంటి పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడాల తార పరుశరాములు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వం రెడ్డి, మాజీ సర్పంచి భూసారపు పరుశు రాములుగౌడ్, సుల్తాన్‌పూర్ సర్పంచి అర్చనపెల్లి వెంకటేశ్వరరావు, ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, నాయకులు అజయ్‌గౌడ్, అమ్ముల రమేష్, ఎలిగేడు మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్‌రెడ్డి లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రాకేల్‌దేవ్ పల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి చింతకుంట విజయరమణారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కెసిఆర్ మాటలు ఎవరు నమ్మే స్థితిలో లేరు

**-రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మాయ మాటలు చెప్పి టిఆర్ఎస్ రెండు దఫాలుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దళిత ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెరకాల భూమి ఇస్తానని మోసం చేస్తూ వస్తున్న కెసిఆర్‌ను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందని ప్రజలు నమ్మకంతో ఉన్నారాని నిరుద్యోగ భృతి ఇవ్వని కెసిఆర్ రూ.5000 కూడా పెన్షన్ ఇవ్వడని అనేక రకాలుగా కెసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడాని హామీలను విస్మరిస్తూ నేటి వరకు లక్ష రూపాయల ఋణమాఫీ కాని రైతులు ఎంతో మంది ఉన్నారాని ఆ రైతులే కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతారాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేస్తారాని తెలిపారు. కాంగ్రెస్ మెనిపెస్టో ్టను చూసి అదే విధంగా టిఆర్ఎస్ మెనిఫెస్టో తయారు చేశారాని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి అలాగే దేశంలో కూడా బిజెపిని ఓడించి కేంద్రంలో కూడా కా ంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి స్వర్ణకార సంఘ అధ్యక్షుడిగా సింహాద్రి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా నాంపల్లి సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా దురిశెట్టి నటరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో సింహాద్రి తన ప్రత్యర్థి బెజ్జారపు సత్యనారాయణపై గెలుపొందారు. అలాగే నటరాజ్ తన ప్రత్యర్థి శ్రీరామోజి ప్రవీణ్‌పై గెలుపొందారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు సింహాద్రి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్యపై అనుచిత వాఖ్యలు చేసిన తీరును నిరసిస్తూ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో దహనం చేశారు. మున్నూరుకాపు సంఘంకు చెందిన పలువురు నాయకుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేసి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీనియర్ నాయకులైన పొన్నాల అక్ష్మయ్యను విమర్శించడం సరైన పద్ధతికాదని తక్షణం క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు గంట అశోక్, కొమిరిశెట్టి లక్ష్మణ్, కూర సురేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

**-లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :




ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆర్‌సి శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదానం, నేత్రదానం కరప్రతంను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణదానం చేసిన వారవుతారాని తెలిపారు. త్వరలో చేపట్టబోయే రక్తదాన శిబిరం కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మండల కేంద్రంలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలు అందజేస్తామని తెలిపారు. స్వచ్ఛందంగా నేత్రదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. నేత్రదానం ద్వారా మరొకరికి ప్రపంచాన్ని వీక్షించే అవకాశం కల్పించిన వారవుతామని తెలిపారు. మృతి చెందిన తర్వాత కూడ మన కళ్ళు సజీవంగానే బతికి ఉంటాయన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆర్సి శివ శ్రీనివాస్ ఇటీవలే ఆమెరికా పర్యటన ముగించుకుని, రిజియన్ సెక్రటరి రుద్ర రాంప్రసాద్ దుబాయ్ పర్యటన ఇరువురు ముగించుకుని స్వదేశానికి తిరిగి రాగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సభ్యులు మార్గం రాజేశ్వర్, మహ్మద్ రఫీ, ముత్యాల రమేష్, పుప్పాల మహేష్, మోర సతీస్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



# సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



బిఆర్ఎస్‌పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేడి సదానందం ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, బాణా సంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ గెలుస్తారని, రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రెండవసారి ఎమ్మెల్యేగా భారీ విజయం అందుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాగంటి శంకర్, మందల కిషన్ రెడ్డి, టిబిజికెఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, అధికార ప్రతినిధి గుడెల్లి రాంచందర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ చంద్రశేఖర్, దాసరి బాలరాజు, పులి రాకేష్, కుమార్ నాయక్, వలీయుద్దీన్, ఎర్రవెల్లి గోపాల రావు, ప్రశాంత్ గౌడ్ తదితరులున్నారు.

# డా.కల్వకుంట్ల సంజయ్ బి ఫాం అందుకోవడంపై బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫాంను డా.కల్వకుంట్ల సంజయ్ అందుకున్న సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిటిసి గంగాధర్, కౌన్సిలర్ కిషోర్, జియా, సుధాకర్, ఆనంద్‌గౌడ్, సారథి గౌడ్, తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



శ్రీ అన్నమయ్య మల్టిస్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండ లంలోని బండ లింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఇట్టి కార్యక్ర మాన్ని గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేశారు. కాగా ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ అన్నమయ్య హాస్పిటల్ వారికి గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే డా.అశ్వినిని శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ గోక శేఖర్‌రెడ్డి, ముదాం వేణు, రాజగంగారాం, పెరుమాండ్ల వెంకటేష్, చెన్నూరు శివకుమార్, తోగారి రాజేంధర్, వంజరి శ్రీను, చెక్కల బాలరాజ్, నాగలి మల్లేష్, నేరెళ్ళ ప్రతాప్‌రెడ్డి, ముద్దుల మల్లయ్య, తెడ్డి నడ్పిరాజం, వాల్గొ ్ట్ లక్ష్మణ్, మర్రి గంగారాం, గుజ్జెటి ఆశోక్, ఉపసర్పంచ్ చెప్పాల రాజం, మాజీ సర్పంచ్ ద్యావతి జంగస్వామి, శేఖం పాల్గొన్నారు.

# వీణవంకలో బిఆర్ఎస్ నేతల సంబరాలు..

**వీణవంక, ప్రభాత వార్త:**

సిఎం కేసీఆర్ ఆదివారం ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడాన్ని హర్షిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీతో పాటు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డితో పాటు తదితరులు మాట్లాడుతూ.... మేనిఫెస్టో చూస్తుంటే మూడోసారి సిఎం కాబోయే విధంగా ఉన్నారని, మన ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ గెలిచెంత వరకు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, రమేష్, విండో డైరెక్టర్లు కావ్య శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ అప్కో డైరెక్టర్ సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్,



సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, క్రాంతి, మధు, మొండయ్య పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ సభకు తరలివెళ్ళిన సైదాపూర్ మండల ప్రజలు, నాయకులు

**సైదాపూర్, ప్రభాత వార్త:**



సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామపంచాయతీ పరిధిలోని చింతలపల్లి, ఎలా బోతారం గ్రామ ప్రజలు ఆదివారం జరుగుతున్న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొయ్యడ రాజేందర్, అధికార పార్టీ సర్పంచ్ శిరీష, ముకుందా రెడ్డిలు ఐదు బస్సులను బిఆర్ఎస్ పార్టీ జెండాను ఊపి ప్రజా ఆశీర్వాద సభకు తరలించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ..... మా స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ నాయనమ్మ పుట్టిన ఊరు .... మా ఊరి ఆడపడుచు అయినందున గర్వపడుతూ మా ఆడపచుచూ ఇంటి బిడ్డ వొడితల సతీష్ కుమార్ ను జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజా ర్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ ప్రజా ఆశీర్వాద సభకు నమిండ్ల రవీందర్, పొడేటి ఎల్లయ్య, నమిండ్ల రాజు, మిడిదొడ్డి సుధాకర్, మొలుగు శ్రీనివాస్, నమిండ్ల అశోక్, నమిండ్ల సదానందం, నమిండ్ల బాబు, నమిండ్ల మహేందర్, జంగోని వేణు, బావ్ కుమార్, పైడిపల్లి కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు.

# బిఆర్ఎస్ నాయకులు సంబరాలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మెనిపెస్టోలో పేదలకు, సామాన్య ప్రజలకు అనుకూలంగా ఉందని బిఆర్ఎస్ నాయకులు పెగడపల్లిలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, మేరుగు శ్రీనివాస్, రాజు అంజనేయులు, ఉప్పులంచ లక్ష్మణ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, అందె వెంకటేశం, తాటిపాముల రాజు, మాదారపు కర్ణాకర్ రావు, బొమ్మెన స్వామి, గండ్ర ప్రవీణ్ రావు, ఆనంద్, సొల్లేటి సంతోష్, తోడెటి లోకేష్ యాదవ్, విజయ్ యాదవ్, కడారి తిరుపతి, తోట మహేంధర్, కంబల్ల తిరుపతి, ఐలేని సాగర్ రావు, రాచకొండ ఆనంద్, చిన్నం తిరుపతి, మడిగల తిరుపతి, బోగ లక్ష్మీనారయణ తదితరులు ఉన్నారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ దార బోయిన

**జూలపల్లి, ప్రభాతవార్త :**



దుర్గామేవి నవరాత్రుల సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయ మండపంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని, జూలపల్లి మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని కోరుకున్న సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నర్సింహా యాదవ్, ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మ ఐలయ్య, బండి రాజిరెడ్డి, మల్లేత్తుల కనుకయ్య, బండి స్వామి, మేర శ్రీను, మల్లెత్తుల నర్సయ్య, శ్రీధర్, లచ్చన్న, దీకొండ రమేష్, దీకొండ సాయి ప్రసాద్, అమరగాని శ్రీకాంత్, అమరగాని పురుషోత్తం, దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యువకుల చేరిక

**కోనరావుపేట, ప్రభాతవార్త**



కోనరావుపేట మండలానికి పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేష్ తెలిపారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భూమేష్ ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన యువకులు పార్టీ తీర్థం తీసుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలుపు కోసం సైనికుల్లా యువకులు పని చేయాలన్నారు. జరుగబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురా వేసేలా ప్రతి కార్యకర్త, నాయకుడు పాటుపడాలన్నారు. అధికార పార్టీకి చెందిన ఇన్నాళ్లు చేయని అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఆది శ్రీనివాస్‌ను భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, విజయ్, కనకరాజు, అంకుస్, తంటరాజు, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, వెంకటేష్, రోహిత్‌రెడ్డిలు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు జనగామ శ్రీధర్ ఆసరి సంపత్, బెజ్జంకి కనకయ్య, నాయకులు జూపల్లి శ్రీనివాసరావు, జూపల్లి తిరుమలరావు, హోసరి రవీందర్‌యాదవ్, కొమురయ్య, శ్రీధర్‌రావు, ఆసరి శ్రీనివాసరావులు ఆదివారం శివపల్లి గ్రామంలోని చింతకుంట విజయరమణారావు స్వగృహములో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మినుపాల ప్రకాష్‌రావు, దుగ్యాల సంతోష్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



# ఈ నెల 17న అశీర్వాద సభను విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః**



పట్టణంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ అశీర్వాద సభను ప్రజలందరు పాల్గొని విజయవతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. అదివారం 28 వార్డులో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ నెల 17న సిఎం కేసిఆర్ అశీర్వద సభను విజయవంతం చేయాలని అన్నారు. ప్రజల సంక్షేమం అన్ని సబ్బండ వర్గాలకు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోనే గొప్ప సభగా చిరస్థాయిగా నిలిచి పొయే విధంగా బైపాస్‌లో నిర్వహించే సభకు ప్రజలందరు పాల్గొని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారయణ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అడిచెర్ల సాయి, సత్తర్, మ్యాన రవి, సుంకపాక మనోజ్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః**



అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సిరిసిల్ల జిల్లా న్యూస్ పేపర్ ఏజన్సి అసోసియేషన్ యూనియన్ అధ్వర్యంలో చారిటెబుల్ ట్రస్ట్‌కు 25 కేజి బియ్యం అందజేశారు. నిత్యవసర సరుకులను అందజేశారు. తెలంగాణ ప్రింట్ మీడియా రాష్ట్ర యునియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచంపల్లి రాజు, బాలకృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, వెంగళ శ్రీకాంత్, సాయి, వేంకటేష్, రాగుల వేణు తదితరులు పాల్గొన్నారు.

# కొలనూర్‌లో దుర్గామతా శోభయాత్ర..

**కోనరావుపేట, ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో దుర్గామతా శోభయాత్ర ఘనంగా సాగింది. ఆదివారం అమ్మవారి ఊరేగింపును ప్రధాన కూడలి వద్ద నుంచి మండపానికి డప్పు, వైద్యాలతో ఘనంగా ఊరేగింపుగా తీసుకవెళ్లారు. అమ్మవారి ధర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అమ్మవారి మంగళహారతులతో స్వాగతం పలికారు. దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారి నిత్య దూప దీప నైవేద్యాలను సమర్పించి, దసరా పండుగా పురస్కరించుకోని నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## భారీ ఊరేగింపు - ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ


- అష్టలక్ష్మి దేవాలయం ఆవరణలో దుర్గమాత స్థాపన



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మి ఆలయ ఆవరణలో కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో సప్తమ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మేళతాళాలతో జగదాలయ పురవీధులలో పోతురాజుల విన్యాసాలు,విచిత్ర వేషధారణలతో ఊరేగింపుగా అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలోని మండపంలో మహాకళశ స్థాపన,ప్రాణ ప్రతిష్ఠ అనంతరం దీక్ష స్వీకారం వేద పండితులు ఇచ్చారు. భక్తులకు అమ్మవారు శైలపుత్రి అవతారంలో దర్శనమిచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెళ్ల శంకర్‌తో పాటు మీర్జా అరిఫ్,కల్లెడ వంశీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం పొలాసలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం,రాబోయే ఎన్నికల్లో విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.

# రామగుండం అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

- ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం
- పార్టీ శ్రేణులలో సంబురాలు, బాణ సంచా కాల్చి, మిఠాయిల పంపిణీ
- తిరిగి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసిన నాయకులు





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. దీంతో ఆ పార్టీ నాయకులలో ఆనందాలు వెల్లి విరుస్తున్నాయి. మొదటి నుంచి కూడా ఆ పార్టీ శ్రేణులు ఊహించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకుని అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు రాజ్‌ఠాకూర్‌కు టికెట్ ఇవ్వడం పార్టీ అధిష్టానంకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథ సారథి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. హస్తం మన నేస్తం అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ రామగుండం అభ్యర్థిగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడం పట్ల ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబురాల కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాతపల్లి రవి కుమార్ యాదవ్ పాల్గొని బాణ సంచా పేల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, ప్రతీ పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని, ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారెంటీ పథకాలు ఐన మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, గృహలక్ష్మి, యువ వికాసం, రైతు భరోసాలతో పాటు వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లను తెలియజేయాలని కోరుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే గడిచిన తొమ్మిదేండ్లలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా అవినీతిమయ పాలన కొనసాగిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని వారు కోరారు. ఈ సంబురాల కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు బొమ్మక రాజేష , చుక్కల శ్రీనివాస్, దాసరి ఉమాదేవి సాంబమూర్తి, లీగల్ సెల్ నాయకులు కొప్పుల శంకర్, నాయకులు కటుకం ధనుంజయ్, జిల్లా కార్యదర్శులు ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, ఎస్సీ విభాగం అధ్యక్షుడు తాళ్లపల్లి యుగేంధర్, బిసి విభాగం అధ్యక్షుడు గట్ల రమేష్, మైనారిటీ నాయకులు నజీమొద్దీన్, అబీద్, ఎస్సీ పట్టణ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు నజీం, కుడిదెల శివ, ఎన్ఎస్‌యుఐ నాయకులు దాసరి విజయ్, మెంటం ఉదయ్ రాజ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, బొంతల లచ్చన్న, పాతపల్లి మల్లయ్య, చింతల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు గడ్డం శేఖర్, మారంగుల రమేష్, గుంపుల తిరుపతి, యాద వెంకట రమణ, ఫజల్, మాటూరి సత్య ప్రసాద్, కంకనాల రాజు, పీక అరుణ్, సిరిపురం మమేష్, నాగభూషణం, నంది వెంకటేష్, సాయి ఈశ్వర్, మేకల హరికృష్ణ, పీక శివ, కెంగర్ల కుమార్, కనుకుంట్ల అవోక్, మహిళా నాయకురాల్లు జ్యోతి, సల్మా, లావణ్య, అంజలితోపాటు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వేంకటరమణ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమిలు ఇవ్వడం తప్ప అమలు చేయడం లేదని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు విఫలం అయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రజలందరికి న్యాయం జరుగుతుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కీలకం

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి - యూత్ కాంగ్రెస్ నాయకుల నియామకం
- నియామక పత్రాలు అందజేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో ఆదివారం జగిత్యాల యూత్ కాంగ్రెస్ నాయకులకు నియామకపత్రాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అందజేశారు. యూత్ కాంగ్రెస్ జగిత్యాల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ముత్యాల మల్లేష్,యూత్ కాంగ్రెస్ జగిత్యాల రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీలం నవీన్. జగిత్యాల రూరల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుడిసెల లక్ష్మణ్‌గౌడ్,(బాలు)ను జగిత్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు నియమించగా,ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ నాయకులే కీలకమని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రజల లబ్ది పొందారని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను సిఎం కెసిఆర్ దగా చేశారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధుతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ నియోజక వర్గ స్థాయి సమావేశంలో ఎఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్

**వేములవాడ, ప్రభాతవార్త:** కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలని ఎఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. వేములవాడ పట్టణంలోని హరిమాల గార్డెన్‌లో వేములవాడ నియోజక వర్గ అర్బన్, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్ హాజరయ్యారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ అభివృద్ధి వెనుకబడిపోయిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. కార్యకర్తలు కష్టపడితేనే పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. ప్రస్తుత వేములవాడ ఎమ్మెల్యేకు ఒక ఇల్లు జర్మనీలో, ఇక ఇల్లు హైదరాబాద్‌లో ఉందని అన్నారు. తెలంగాణలో గులాబీ పార్టీ దొంగల పార్టీగా మారిందని అన్నారు. కెసిఆర్‌పైకి గొప్పగా మాట్లాడుతాడని, లోపల అంతా కుట్రలే ఉంటాయని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంను మార్చాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. పట్టణంలో, అర్బన్, రూరల్‌లో 73వేల ఓట్లు ఉన్నాయని, 50వేల ఓట్లు సాధించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యుద్ధం బిఆర్ఎస్‌తో కొనసాగుతోందని, కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాబోయే 45 రోజులు అత్యంత కీలకం, బూత్ లెవల్ ఒక టీం లాగా ఏర్పడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వకులాభరణం శ్రీనివాస్, పెళ్లి కనకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు తదితరులు ఉన్నారు.



## మంత్రి కేటిఆర్‌కు మద్దతుగా టెక్స్‌టైల్స్ పార్క్ యజమానుల ఏకగ్రీవంగా తీర్మానం



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల తారకరామరావు మద్దతుగా టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆదివారం టెక్స్‌టైల్స్ పార్క్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. అనంతరం టెక్స్‌టైల్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగసభను పరిశ్రమ యజమానులు, కార్మికులు, అనుబంధ రంగాల కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. అలాగే త్వరలో జరిగే ఎన్నికల్లో కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కెటిఆర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్క్ అసోసియేషన్ కార్యదర్శి అంకారపు కిరణ్, ఉపాధ్యక్షులు దుబాల మొండయ్య, కోశాధికారి ఎల్లె లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి బొద్దుల వేణు ప్రసాద్, పరిశ్రమ యజమానులు కళ్యాదపు సుభాష్, గాజుల రాజేశం, వాసం శ్రీనివాస్, బొద్దుల సుదర్శన్, యేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పాత్ర చాలా ఆదర్శనీయం

**- ఆల్ఫోర్స్‌లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం**

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భగత్నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతావాహన, అల్ఫోర్స్ విద్యాసంస్థల వారు సంయుక్తంగా నిర్వహించినటువంటి 2 రోజుల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా లయన్ హెచ్.రాజిరెడ్డి, గవర్నర్, 320జి, లయన్ యాదగిరి శేఖర్‌రావు, క్లబ్ అధ్యక్షులు, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, డాక్టర్ బి.మధుసుధన్‌రెడ్డి ఇతర ప్రతినిధులు హాజరైయ్యారు. వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి విద్యల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పాత్ర చాలా ఆదర్శనీయమని, సమాజాభివృద్ధికి చాలా దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యావిదానాన్ని మార్చాలని, ఉపాధ్యాయులకు శిక్షణ కల్పించి వివిధ దేశాల పట్ల విస్తృత అవగాహన ఏర్పరిచినట్లైతే వారు సమాజ అభివృద్ధిలో పై చేయి



సాధించినవారవుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్వెస్టు దిగ్విజయంగా అమలుపరుస్తూన్నందుకు, విద్యార్థులకు చాలా విస్తృతంగా అవగాహన పెంపొదిస్తున్నందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు మెమొంటోను ప్రధానం చేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, మహేందర్, సత్యనారాయణ, అరవింద్, ట్రైనర్ రేణుక, ఇ.రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలుకు చట్టం తేవాలి

**- బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్**

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** విస్తారంగా ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేటు రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలుకోవడం లేదని అమలుకు చట్టం తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి దళిత్ సమ్మిట్ జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికి అట్టడుగు వర్గాలైన దళితులు గిరిజనులు మైనార్టీ వెనుకబడి తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తుందని, రాజ్యాంగానికి గుండే కాయలాంటి ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలిగించారని, పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కుపాదం మోపుతున్నారని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారి




అభివృద్ధికి ఖర్చు పెట్టే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎత్తివేశారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అడ్మిషన్‌లలో విద్యా హక్కు చట్టం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయడం లేదని అన్నారు. దళిత గిరిజన మహిళలపై దాడులు అత్యాచారాలు, హత్యాలు విపరీతంగా పెరిగాయని, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై అగ్రకుల పేత్తందారులు దాడులు, బహిరంగ హత్యలు పెరుగుతున్నాయని, వీటి నియంత్రణకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సృజన్‌కుమార్ డిమండ్ చేశారు. ఈ సమావేశంలో తాళపల్లి లక్ష్మణ్, మంద సుదర్శన్, శంకర్, రాజయ్య, రవీందర్, అనిల్ పాల్గొన్నారు.

# ఏఎన్‌సీ ఇనిస్టిట్యూట్ పేరేంట్స్ క్రికెట్ లీగ్ ప్రారంభించిన మేయర్ సునీల్‌రావు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత లభించిందని, ప్రతి క్రీడలో క్రీడాకారులు ఆసక్తి కనబరుస్తున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో ఆదివారం ఏఎన్‌సీ పాఠశాల విద్యార్థుల పేరేంట్స్ క్రికేట్ లీగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు ముఖ్యఅతిధిగా హాజరై, క్రికెట్ టోర్నమెంట్ లీగ్‌ను ప్రారంభించారు. ఇరు జట్లలో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేస్కోని అభినందించారు. అనంతరం క్రికేట్ ఆడి టోర్నమెంట్ లీగ్‌ను ప్రారంభం చేశారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేత జట్టుకు యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. క్రికెట్ క్రీడ అనేది ఎంతో ప్రాధాన్యత ఉన్న క్రీడ అన్నారు. చాలా మందికి క్రీకెట్ క్రీడపై ఆసక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. క్రికేట్ ద్వారా శారీరక ధారుడ్యం పెరగటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని, రెండింటిని క్రీడాకారులు సమానంగా



స్వీకరించాలన్నారు. ప్రతి క్రీడలో మనము ఎంత వరకు నైపుణ్యం సాధించామన్నదే మనకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌సీ చైర్మన్ కే.రత్నకర్, విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో అన్ని వర్గాల అభివృద్ధికి సానుకూలంగా ఉండడంతో ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కరీంనగర్, వరంగల్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామంచ గోపాల్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి ప్రజలకు అండగా ఉంటా-మాజీ ఎమ్మెల్యే,బీజేపీ నాయకుడు ఆరెపల్లి మోహన్

**మానకొండూర్, ప్రభాతవార్త :** బీజేపీని ఒక్కసారి ఆశీర్వదించండి మానకొండూర్ బిడ్డగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే,బీజేపీ నాయకుడు ఆరెపల్లి మోహన్ కోరారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకుడు ఆరెపల్లి మోహన్‌కు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి పల్లెమీద బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలో బీజేపీ పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల హామీలను ప్రజలు నమ్మరని వాఖ్యానించారు. గతంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేశామని, ప్రజలు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి



ఏంలేదని, కేంద్ర ప్రభుత్వం నిధులతో పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. బీజేపీ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కరీంనగర్ వార్త

# కాంగ్రెస్ మొదటి జాబితాతో కారుకు రివర్స్ గేరే

**- కరీంనగర్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.సిరాజ్ హుస్సేన్**



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రంలోని 55 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ అభ్యర్థులతో విడుదల చేసిన మొదటి జాబితాతో కారుకు రివర్స్ గేరే అని డిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.సిరాజ్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇక త్వరలో విడుదల చేయబోయే కాంగ్రెస్ పార్టీ పూర్తి జాబితాతో కారు పార్టీ కుప్పకూలడం ఖాయమని, ఇప్పటికే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నేతలను ప్రజలు అడుగడుగునా అడ్డుకోవడం, హామీలను అమలు చేయకపోవడంపై నిలదీయడంతో కేసీఆర్ గుండెల్లో భయం మొదలైందని, ఇక సర్వేలన్నీ కాంగ్రెస్ గెలుపు ఖాయమని చెప్పడంతో దికున్కతోచని స్థితిలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ దిశగా ఇప్పటికే ప్రచారం ప్రారంభించడం జరిగిందని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అసలు సినిమా ముందు ముందు చూపిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీకి తెలుసని, ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ప్రజలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని, నిశబ్దంగా ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సునామి సృష్టించనున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# ఆల్ఫోర్స్ హై స్కూల్‌లో ఘనంగా ఎన్‌సీసీ క్యాంపు ప్రారంభం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త :** విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని, అన్ని రకాల బాధ్యతల పట్ల అవగాహన ఉండాలని కల్నల్ డానియల్ లాట్‌జెన్ అన్నారు. ఆదివారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ హై స్కూల్‌లో (పీబీఎస్‌ఈ) ఏర్పాటు చేసినటువంటి ఎన్‌సీసీ క్యాంపును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ .. ఈ క్యాంపు 40 రోజుల పాటు కొనసాగుతుందని, ప్రతి రోజు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులో 500ల మంది క్యాండెట్లు పాల్గొంటారని, ఈ క్యాంపులో పాల్గొనే వారు చాలా గొప్ప అనుభవాన్ని పొందుతారని ప్రత్యేకంగా విపత్తుల సయంలో వ్యవహరించే విధానాలు స్పష్టంగా చేస్తారని తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొనే వారికి చివరి రోజు సర్టిఫికేట్‌లను ప్రధానం చేయడం జరగడంతో పాటు భవిష్యత్తులో నిర్వహించే మరిన్ని కార్యక్రమాల పట్ల అవగాహన చేస్తామని పేర్కొన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి బాధ్యత, తదితర అంశాలను సముచితంగా బోధించడం జరుగుతుందని, సైన్యంలో పాటించే నియమ నిబంధనలను పాటించడం జరుగుతుందని అన్నారు. ఆల్ఫోర్స్‌లో శిక్షణ పొందడం చాలా గొప్ప అనుభూతిని ఇస్తుందని తెలిపారు. చక్కటి సదుపాయాల ద్వారా మరింత ఉత్సాహంగా పాల్గొనవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్బార్ మబర్, సాగర్‌సింగ్, క్యాప్టెన్ సింజెన్, ఏఎన్‌వోలు త్రివేణి, జీ.హరీష్ బాబు, సీహెచ్ ఉదయ్‌శ్రీ, ఓ.సత్యప్రకాష్, కేర్ టేకర్స్, క్యాంటెట్స్ పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో.. మొదలైన శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**5మండలాల పరిధిలో అమ్మవారి ప్రత్యేక పూజలు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

సృష్టికి మూలం అమ్మ.. అమ్మలకన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. అష్టదశ రూపాలలో పూజలందుకునే ఆది పరాశక్తి శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్, వీణవంక మండలాల పరిధిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు రోజుకు ఒక అలంకరణ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుంటారు. ఒక్క జమ్మికుంట పట్టణంతో పాటు మండల పరిధిలో అమ్మవారి విగ్రహాలను గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో ప్రతిష్టించారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రతి యేట శ్రీ



దుర్గామాత సేవ సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తారు. పూజారులు సమ్మాల ప్రసాధాచార్యులు, సముద్రాల కిషారాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని వేద మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో అమ్మవారిని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణంలోని వందలాది మంది తరలివచ్చారు. మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరదేవి రూపంలో దర్శనమిచ్చారు. అనంతరం ఆశేశంగా తరలివచ్చిన భక్తులు ప్రత్యేక కుంకుమ పూజలు జరిపించారు. మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత అష్టత్తోర శతనామవాలి పారాయణాలు జరిపించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 23వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ నిర్వాహకులు కె విజేందర్‌రెడ్డి, కె రవిచందర్‌రెడ్డి, సధాకర్, సాంబశివరెడ్డి, సంతోష్‌రెడ్డిలతో వందలాది మంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## అపర భద్రాద్రిలో ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2003 - 2004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత పదవులు చదివి కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరి కొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో స్థిరపడగా మరి కొంత మంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. వారంతా ఆదివారం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారందరూ ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలు నడుమ నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయుల దండన, క్రమశిక్షణ తో కూడిన విద్య చెప్పడం వల్ల తాము ఉన్నత స్థానాలకు చేరుకున్నామని పలువురు విద్యార్థులు ఈ సందర్భంగా తమ ఉపాధ్యాయులతో ఆనంద బాష్పాలురాల్చారు. ఈ కార్యక్రమంలో నాటి హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు సుజాత, రాజేందర్, శశికళ, విద్యార్థులు సుమలత, వసంత, సుజాత, శ్వేత, సుమలత, ఇతర పూర్వ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

జూలపల్లి, ప్రభాతవార్త :



ఆర్మీ జవాన్ ను సన్మానించిన గ్రామస్థులు, ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ సుజాత-రాజమౌళి కుమారుడు వడ్లకొండ సంజయ్ భారత రక్షణ రంగం(ఆర్మీ)లో ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఉత్తరాఖండ్‌లో పోస్టింగ్ పొంది స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా వారిని పూలమాల, శాలువాతో సత్కరించిన పెద్దాపూర్ గ్రామస్థులు ఈ సందర్భంగా సీపెల్లి గోపాలకృష్ణ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో వెళ్లి ఇతర రక్షణకు తోడ్పడడాన్ని వారు అభినందించారు. అలాగే వారిని ఆదర్శంగా తీసుకొని యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండి భారతమాత సేవలో నిమగ్నమై ఉండి దేశ రక్షణకు తోడ్పడాలని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్, బొజ్జ మల్లయ్య, గుర్రం చంద్రయ్య, యాదవ సంఘం అధ్యక్షులు జెకె యాదవ్, మూడపల్లి లక్ష్మయ్య, తొగరు నరేష్, వడ్లకొండ సంపత్, బొజ్జ స్వామి, మద్దెల నరేష్, కొక్కుల శంకరయ్య, చొప్పరి రాజయ్య, నర్సయ్య, పెద్దపల్లి కుమారస్వామి, ఆశాడపు రవీందర్, పనగట్ల అరుణ్, చుంచు శ్రీనివాస్, కల్లెపల్లి స్వామి, పులిపాక రమేష్, జెల్ల రాకేష్, దాడి పనగట్ల ఉదయ్, గుర్రం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో విడుదల పట్ల బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం పట్ల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి సీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు రాజకుమార్‌యాదవ్, సింగిల్ విండో చైర్మన్ సదువు రామచంద్రారెడ్డి, సర్పంచ్లు ఆడపు శ్రీదేవి రాజు, కొనకటి మల్లారెడ్డి, ఎంపీటీసీలు కదురు మానస సతీష్, కో ఆప్షన్ నెంబర్ ఎండి ఇబ్రహీం, బూర్ల రవి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్లపల్లి గ్రామంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఆవుల రాములు, ఆవుల జైపాల్, అనుముల అశోక్, మంద రాజిరెడ్డి, మేడిద లింగరెడ్డి, ముస్కు వంశీ, ఆనంద్, గొడుగు రాజు, పెండ్లి దిలీప్, సందీప్, బండారి సంపత్, తదితరులు చేరారు. వారిని పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు మధు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేగా దాసరిని గెలిపించాలని దాసరి సతీమణి పుష్పలత ప్రచారం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి పుష్పలత గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత మాట్లాడుతూ... తెలంగాణ సిఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందేలా చూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ సతీష్, పచ్చిమట్ల శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, బోడకుంట నరేష్, బుద్దే కుమార్, బుద్దే పోశెట్టి, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, తీర్థాల కుమార్, వంగ రాయమల్లు, బోడకుంట మహేందర్, నూతి కళ్యాణి శంకర్, రాచర్ల రాజేశం, కొండ్రా లక్ష్మణ్, రేగుల సదానందం, రాచర్ల కుమార్, గడ్డం శ్యామ్, కొండ్ర ఓదెలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న యువకుడు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో శనివారం కరీంనగర్ - వరంగల్ రహదారి పక్కన గుర్తు తెలియని మహిళ పర్సు కిందపడగా గమనించిన యువకుడు బొమ్మ వినోద్ పర్సు తెరిచి చూడగా అందులో రూ. 6400 ఉన్నట్టు యువకుడు తెలిపారు. దానిని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించి సదరు మహిళలకు అందజేయావలసిందిగా పోలీస్ సిబ్బంది కోరారు.

# ప్రజల ఆశీర్వాదంతోనే తనకు టికెట్ ఇచ్చింది

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి...
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం
- బిఆర్ఎస్ హామీలను నమ్మి మరోసారి మోసపోవద్దు
- ప్రజా దీవెన యాత్రలో మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.





ఈ సారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, బిఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రామగుండం నియోజక వర్గంలో చేపట్టిన ప్రజా దీవెన కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం 5వ రోజు డివిజన్‌లో పాల్గొన్నారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వండి అని, అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వ ర్యంలో 5వ డివిజన్‌లో లక్ష్మ ణ్, రహీం, 3వ డివిజన్‌లో ఈదునూరి మల్లేష్, మేరుగు లింగమూర్తి, వైసిపి అనిల్, 2వ డివిజన్‌లో మేడిపల్లి మల్లేష్, కిరణ్, 23వ డివిజన్‌లో ముచ్చ కుర్తి రమేష్, టి. ప్రకాష్, మని, 4వ డివిజన్‌లో సురేం దర్ రెడ్డి, సరితా ఆధ్వ ర్యంలో, 9వ రోజు ప్రజా దీవెన యాత్ర నిర్వహిం చారు. పలువురు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ రాజ్ ఠాకూర్‌కు రావడం పట్ల పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. గత 15 సంవత్సరాలు ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామని, ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వడం జరిగిందని, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు లేక, పరీక్షలు సరిగా నిర్వహించలేక యువకులు నిరుద్యోగులుగా మారి ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. మాయ మాటలతో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి మళ్లీ ప్రజల్లోకి వస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు.ప్రశ్నించే గొంతులో తనను అసెంబ్లీకి పంపిస్తే రామగుండం ప్రాంతాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ కార్డులు 500 రూపాయలే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట అందజేస్తామని, పెళ్లయిన ప్రతి గృహిణికి నెలకు 2500 అందజేస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. విద్యార్థులకు విద్య లోన్, ఆరోగ్య శ్రీ పథకం పది లక్షల రూపాయలకు పెంచామని, కౌలు రైతులకు సాగు, రైతులకు ఎకరానికి 15వేల రూపాయలు అందజేస్తామని, వరి పంటకు బోనస్‌గా 500 రూపాయలు అందజేస్తామని, ప్రతీ ఇంటికి తిరుగుతూ, ప్రతీ గడపకు పోయి ప్రతీ కుటుంబాన్ని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐక్య రాజ్య సమితిలో ప్రశంసలు పొందిన వ్యక్తి సిఎం కెసిఆర్

- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సిఎం కెసిఆర్
- తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ మహిళకు నెలకు రూ.3వేల జీవన భృతి
- మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఐక్య రాజ్య సమితిలో ప్రశంసలు పొందిన వ్యక్తి సిఎం కెసిఆర్ మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి అన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రథ సారథి సిఎం కెసిఆర్ విడుదల చేసిన మేని ఫెస్టోలో తెల్లకార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి సన్న బియ్యం, బిపిఎల్ ప్రతీ ఒక్క కుటుంబానికి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి ఏదేని కారణం చేత చనిపోయిన 5లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించారని, తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలందరికీ నెలకు 3వేల రూపాయల ఆసరా పెన్షన్, 2016 నుంచి 5000లకు పెంచారని, వికలాంగులకు రూ.4016 నుంచి 6వేల రూపాయలకు పెంచారని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఐక్య రాజ్య సమితిలోనే ప్రశంసలు పొందిన రైతు బంధు పథకానికి సంవత్సరానికి 10వేల నుంచి 12వేలు, 16వేలు, గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే ఇంకా ఎన్నో స్కీంలు పెట్టి తెలంగాణ అభివృద్ధికి పాటు పడుతున్న సిఎం కెసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు టపాసులు కాల్చారు. పెద్దపల్లిలో మూడవ సారి గెలిచేది దాసరి మనోహర్ రెడ్డి అని, తెలంగాణ రాష్ట్రానికి మూడవ సారి సిఎంగా కెసిఆర్ తప్పకుండా అవుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అంబటి లక్ష్మీనారాయణ, వర్ష రాజయ్య, బండ మొగిలి, కట్టెకోల రామ్మూర్తి, పల్లె అనిల్, సుద్దాల వెంకన్న, ఇరుగురాల అంజన్న, కల్లెపల్లి శ్రీను, నర్సింహ చారి, ఎండి.జలీల్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా చింతపండు మహేందర్ పటేల్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కీలక సమావేశాన్ని ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుల నిర్ణయం మేరకు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా పెద్దపల్లి జిల్లా రాగినేడు గ్రామానికి చెందిన చింతపండు మహేందర్ పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అత్యవసర పరిస్థితిలో ఈ కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీన్ని జిల్లా అధ్యక్షులకు, మండల అధ్యక్షులకు, గ్రామ అధ్యక్షులకు ఇటీవలే మెసేజ్ ద్వారా సమాచారం అందజేస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. త్వరలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముకుంద అనిల్, సంఘం రాష్ట్ర కార్యదర్శులు బండ రమేష్ పటేల్, మోహన్ పటేల్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇనుముల అరుణ్ పటేల్, మున్నూరు కాపు యువజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాదా క్రాంతి పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ పటేల్, మున్నూరు కాపు యువజన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోగరి రమేష్ పటేల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చందు పటేల్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డ రాజ్‌కుమార్ పటేల్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా

- మాజీ ఎమ్మెల్యే సోమారపు ప్రకటన
- రామగుండంలో త్రిముఖ పోటీ తప్పదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రామగుండం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ స్పష్టం చేశారు. భాజాపాకు రాజీనామా చేసిన ఆయన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. రామగుండం నియోజక వర్గంలో రెండు పర్యాయాలు 2009లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తరువాత 2014వ సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండు సార్లు విజయం సాధించిన సోమారపు సత్యనారాయణ తిరిగి 2018లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ ఆయన పరాజయం పాలయ్యారు. ఆ తరువాత రామగుండంలో జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన బిజెపిలో చేరారు. దాదాపుగా ఈ నాలుగు సంవత్సరాలు ఆయన బిజెపిలోనే కొనసాగి, ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తరువాత ఆయనకు టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీతోపాటు ఇటీవల నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. నిన్న ఢిల్లీ వరకు పోయి వచ్చిన ఆయన ఈ రోజు ఇక స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటానని చెప్పారు. అయితే ఆయనకు రామగుండం నియోజక వర్గంలో ఒక ప్రత్యేకత ఉంది. ఆయనకు బలంగానే ఓటు బ్యాంక్ కూడా ఉంది. సోమారపు సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ప్రముఖ రాజకీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో కొంచెం గుబులుగానే ఉందని భావిస్తున్నారు. అయితే ఆయన చీల్చుకునే ఓట్లు ఎవ్వరివని ఇక్కడ చర్చ కూడా జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు నష్టమా లేక కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్‌కు నష్టమా ఎవరి ఓట్లు పోతాయని రాజకీయ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, పరిశీలకులు లెక్కలు వేస్తున్నారు. ఏది ఏమైనా సోమారపు సత్యనారాయణ పోటీతో రామగుండంలో త్రిముఖ పోటీ సహజంగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

## రామగుండం భాజాపా అభ్యర్థిగా రావుల రాజేందర్ ?

- జిల్లా అధ్యక్షునికే అవకాశం ఇస్తున్న అధిష్ఠానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్‌కు అవకాశం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల ఎన్నికల సమయంలో పార్టీ నమ్ముకున్న అభ్యర్థి రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ రాజీనామా చేశారు. అంతకు ముందు మరో సీనియర్ నాయకులు కౌశిక హరి కూడా టికెట్ రాదని భావించి, బిజెపికి రాజీనామా చేశారు. ఇక ఏ రాజకీయ నాయకులను నమ్మకుండా బిజెపి సీనియర్ నాయకుడు రావుల రాజేందర్‌కు పార్టీ టికెట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం నాడు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ చేసిన బిరుదు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా రాధాక్రిష్ణ మున్సిపల్ కార్మికులకు, మహిళలకు బట్టలు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు చేతుల మీదుగా ఆదివారం తన నివాసంలో పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా విజయ రమణా రావు మాట్లాడుతూ గత నాలుగేళ్ల నుంచి మున్సిపల్ కార్మికులకు వైస్ చైర్మన్ బిరుదు సమతా రాధాక్రిష్ణులు కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య, కుమార్, కిషోర్ తదితరులున్నారు.

# ప్రకృతిని ఆరాదించే పండుగ బతుకమ్మ

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగ అని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వెలిచాల గ్రామంలోని సరస్వతి స్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని కొనియాడారు. పుష్పాలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్దిగా పొంది పొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుందని అన్నారు. భూమి, జలంతో మానవ అనుబందాన్ని గొప్ప సంబురంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారని వివరించారు. బతుకమ్మ సంబురాల్లో బొడ్డెమ్మ (దుర్గాదేవి) ను బతుకమ్మతోపాటు తయారు చేసి ఆటపాటల అనంతరం నిమజ్జనం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, సామాజిక కార్యకర్త కల్లెపల్లి పర్శరాం, నాయకులు వీర్ల సంజీవరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గోన్నారు

# చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం

గంగాధర ప్రభాతవార్త:



ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో కుటుంబాన్ని పోషించలేక కుటుంబ భారంతో ఆత్మహత్య చేసుకున్న గంగాధర మండల గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బొల్లి రమేష్ కుటుంబానికి గంగాధర మండలం పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ప్రసాద్ ఆద్వర్యంలో ఆదివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి కుల బాంధవుడు బొల్లి రమేష్ విషాద సంఘటన తెలిసి చలించి ఆర్థికంగా ఆదుకొమ్మని పిలుపు నిచ్చిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం చేసిన కులబాందావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అద్యక్షులు కొక్కుల లచ్చయ్య, ఉపాధ్యాక్షులు బొల్లబత్తిని నర్స య్య, ఆర్థిక కార్యదర్శి బండారి గంగ మల్లేశం, ఉపసర్పంచ్ వేముల శ్రీదర్, ఐట్ల రవీందర్, తదితరులు పాల్గోన్నారు.

# గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణించాలి

**-పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం**

**-గంగపుత్రం సంఘం అధ్యక్షుడు శంకర్**

కోనరావుపేట,ప్రభాతవార్త



గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణిస్తూ, విజయం సాధించాలని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మంగినిపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన కూర శిరీష, మంగినిపల్లి భాస్కర్‌లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉందనీ, యువత మరిన్ని ఉద్యోగాలు సాధించి, తల్లిదండ్రులు కన్న కలలను నేరవేర్చాలన్నారు. కుల వృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు, ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పాటు అందులో పోలీస్ ఉద్యోగాలు సాధించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉద్యోగాలు తమ కులానికి చెందిన యువత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూర రాజు,దేవయ్య, సత్తయ్య, శరబంధం, రాములు, వెంకయ్య, దేవయ్య,నర్స య్య,బాలయ్య, శ్రీనివాస్, పోషయ్య, శెట్టి,జలంధర్‌లు ఉన్నారు.

# గడగడపకు కాంగ్రెస్ పార్టీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని దేవికొండ, ల్యాగలమర్రి, రాంబద్రునిపల్లి, ఎల్లాపూర్, కీచులాటపల్లి గ్రామాలలో ఆదివారం జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఓటర్లను కోరారు. దేవికొండ గ్రామంలో మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. దేవికొండ గ్రామంలో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో లక్ష్మణ్‌కుమార్ అధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, అనీల్, మల్లారెడ్డి, తిరుపతి, ప్రవీణ్, శేఖర్, భాస్కర్, జితేంధర్, మల్లేషం, మహేష్, రాకేష్, మల్లారెడ్లి, కల్లపెల్లి రాజు ఉన్నారు.

# నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ ఎంపీపీ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరాం గౌడ్. ఈ సందర్భంగా సెంటినరీకాలనీ టౌన్ కాంగ్రెస్ అద్యక్షుడు కాటం సత్యం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడిగా రొడ్డ బాపు. మండల కన్వీనర్ గా మహేశ్వర రావు, మండల ప్రచార కార్యదర్శిగా ముస్త్యాల శ్రీనివాస్ లను నూతనంగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును భారీ మెజారటీతో గెలిపించి మంథనిలో కాంగ్రేస్ జెండా ఎగురవేసే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఎంపీటీసీ గణపతి, సీనియర్ నాయకులు వనం రాంచందర్, రవీందర్ రెడ్డి, దేవునూరి శ్రీనివాస్, ఎరుకల బాపురావు, పివి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసి సభ్యులు గంట వెంకట రమణారెడ్డి తండ్రి మోహన్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటివలే మృతి చెందగా వారి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు రేండ్ల సనత్ కుమార్ పరామర్శించారు. ఈ సంధర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చొప్పదండి వార్త



## షణ్ముక అగ్రిటెక్ కంపెని ఆద్వర్యంలో డ్రోన్‌తో మందుల పిచికారి

చొప్పదండి ప్రభాతవార్త:



షణ్ముక అగ్రిటెక్ కంపెని వారి ఆద్వర్యంలో డ్రోన్ సహాయంతో రైతులు పండించే పంటలకు మందులను పిచికారి చేయవచ్చని కంపెని రీజనల్ మేనేజర్ గుండ్ల స్వామి తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో మనుషుల ద్వారా కాకుండా ఆదునిక పరికరమైన డ్రోన్ సహయంతో వరి, పత్తి, మిరప, కంది తదితర పంటలకు శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెని, షణ్ముక అగ్రిటెక్ ఆద్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఎకరానికి 12 లీటర్ల మందును పిచికారి చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, వి. తిరుపతి రెడ్డి, సీనియర్ ఎఎస్ఎమ్ శ్రీనివాస్, ఎస్ఒ కె. శ్రీనివాస్, కోట నరేష్, కంపెని ఫీల్డ్ ఆఫీసర్లు మహేందర్, ప్రసాద్, శ్రీనివాస్, తిరుమల్, అంజనేయులు, రాకేష్, తదితరులు పాల్గోన్నారు.

## దాండియా ఆటలతో అమ్మవారికి ఘన స్వాగతం

చొప్పదండి ప్రభాతవార్త:



దేవి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా పట్టణంలోని రామాలయం వీధిలో నెలకొల్పిన అమ్మవారి మండపం వద్దకు పలువురు మహిళలు దాండియా ఆటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత ఒడ్డెపల్లి భారత శంకరయ్య, మాత యూత్ అద్యక్షులు బొడిగే యుగేందర్, యంగ్‌బాయ్స్ యూత్ అద్యక్షులు ఎండి జహీరోద్దిన్, ఎలిగేటి సంజీవ్, గుంటి శ్యామ్‌కుమార్, సింహచలం కన్నా, మంద శ్రీరామ్, మంద చందన్‌కుమార్, నవీన్, సాయి, రాకేష్, శేఖర్ గౌడ్, ఖాజా ఆలీ, శ్రీను, జె. రమేష్, పలువురు మహిళలు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మె పరిస్థితిలో లేరు

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్ రూపోందించిన గ్యారంటీలను ప్రజలు నమ్మె పరిస్థితులో లేరని బిఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గ యువజన అద్యక్షులు బందారపు ఆజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మళ్లీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌గెలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు మారం యువరాజ్, ఉపాధ్యాక్షులు కోలపాక ప్రశాంత్, నియోజకవర్గ ఉపాధ్యాక్షులు భక్తు కుమార్, మల్లారపు శ్యాం, బిఆర్ఎస్వి పట్టణ అద్యక్షులు నరేష్ రావణ్, కడారి వెంకటేష్, ఉదారంవేణు, పెద్దెల్లిఅనిల్, శేఖర్, శశి, రాజు, రవీందర్, రమేష్, చింటూ, లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

# 17న జరిగే కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

– ఎంపిపి పడగల మానస – తంగళ్ళపల్లి మండలం నుంచి 15వేల మందిని సభకు తరలిస్తాం: బిఆర్ఎస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈ నెల 17న సిరిసిల్లలో తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఇంటింటా తిరుగుతూ బొట్టు పెట్టి ప్రజలను ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ ఈ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు పాల్గొంటారని, సుమారు లక్ష మందికి పైగా కనివిని ఎరుగని రీతిలో నియోజక వర్గ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభకు మండలం నుంచి 15వేల మందిని జన సమీకరణ చేసేందుకు ప్రతీ కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాలే పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు



వేణుగోపాల రావు, ఎఎంసి డైరెక్టర్ సద్ద రోజా, జాగృతి మండల అధ్యక్షుడు రాం గౌడ్, కోడం సంధ్యారాణి, భాను మూర్తి, హమీద్, కనకరాజు, అనిల్ గౌడ్, వార్డు భ్యులు రెడ్డి పరుశ రాములు, జగత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు వేలాది తరలి రావాలి

– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని లక్ష్మీపూర్, తాడూర్, పాపయ్యపల్లె, గోపాల రావుపల్లె, మండేపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించి, ప్రజా ఆశీర్వాద సభ కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిపి పడగల మానసలు మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జన సమీకరణలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కోడి అంతయ్య, దుర్గ ప్రసాద్, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి



వెంకట రమణారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అవదూత మహేందర్, నూనె కిషన్ యాదవ్, గనప మదన్ మోహన్ రెడ్డి, గోట్ల ఐలయ్య యాదవ్, జవహర్ రెడ్డి, నవీన్ రావు, నక్క కొమురయ్య, గోగు మల్లేశం యాదవ్, అరుకుటి మహేష్ యాదవ్, నక్క రవి, నక్క తిరుపతి, చెన్నవేణి రాములు, చెన్నవేణి తిరుపతి, పరుశ రాములు, శ్రీకాంత్, ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ నియోజక వర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ఎంపిపి బైరగోని లావణ్య, రామన్నపేట సర్పంచ్ దుమ్ము అంజయ్యలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి చల్మెడల లక్ష్మీనర్సింహా రావు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మూడవ సారి చంద్రశేఖర్ రావును ముఖ్యమంత్రిగా ఎన్నుకొని దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్ తదితరులున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

– భాజాపా స్థాయి బూత్ కమిటీ సమావేశంలో ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.




అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణం లోని భీమేశ్వర గార్డెన్‌లో ఆదివారం అసెంబ్లీ స్థాయి బూత్ కమిటీ సమావేశం జరిగింది. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేసి, భాజాపా అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటింటికి తీసుకెళ్లి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నమనేని వికాస్ రావు, తుల ఉమా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, నాయకులు ఎర్రం మహేష్, ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో మంత్రి కెటిఆర్‌కు వడ్డెర సంఘం సంపూర్ణ మద్దతు

– మంత్రి కెటిఆర్‌తోనే సిరిసిల్ల అభివృద్ధి సాధ్యం
– వడ్డెపల్లి సంఘం నేతలు – మంత్రి కెటిఆర్ నామినేషన్ల ఖర్చు కోసం రూ.10,116 అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల వడ్డెర సంఘం అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కెటి రామారావుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో వడ్డె సంఘం సభ్యులు సమావేశం నిర్వహించి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్ముతూ తీర్మాణం చేశామని, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు దేవయ్య, సభ్యులు, నేతలు తెలిపారు. మంత్రి కెటిఆర్ నామినేషన్ల ఖర్చు కోసం రూ.10,116 రూపాయలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం వడ్డెర సంఘం తీర్మాణాన్ని స్వాగతిస్తూ బిఆర్ఎస్ నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, బిఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రాంమోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట మోహన్ రెడ్డి, పడిగెల రాజు, ఎఎంసి డైరెక్టర్ సద్ద రోజా, కోడం సంధ్యారాణి, వడ్డెర సంఘం నేతలు, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

చందుర్తి, ప్రభాతవార్త.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారు మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే కదిరు వద్ద యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా బండపల్లి గ్రామంలో యువకులు భవానీ దీక్షను చేపట్టారు. మండలంలోని మల్యాల, తిమ్మాపూర్, మర్రిగడ్డ, లింగంపేట, చందుర్తి, జోగాపూర్, నర్సింగాపూర్, రామన్నపేట, కట్ట లింగంపేట తదితర గ్రామాల్లో దుర్గా మాతలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ప్రతిష్ఠాపనతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

వేములవాడ వార్త

# న్యాయం చేయాలని పౌల్ట్రీ రైతుల ఆవేదన

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో పలు గ్రామాలకు చెందిన పౌల్ట్రీ రైతులు తమ పౌల్ట్రీకి సంబంధించిన సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా కోసం గతంలో పని చేసిన సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్‌కు సంబంధించిన కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించి విద్యుత్ కనెక్షన్లు పొందామని, ఇప్పుడు విద్యుత్ సిబ్బంది అప్పటి కనెక్షన్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, సంస్థకు డబ్బులు చెల్లించలేదని వాటిని తొలగిస్తున్నారని మండల పౌల్ట్రీ రైతులు శనివారం చందుర్తి మండల సెస్ సేవాసదన్ ముందు నిరసన తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఇప్పటికే సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు విజ్ఞప్తి చేశారు. చందుర్తి, రుద్రంగి మండలాలకు చెందిన పౌల్ట్రీ రైతులు సుధాకర్ రావు, దేవరాజు, బోరుగాయ నవీన్, మ్యాకల పర్శ రాములు, నవీన్, దశరథం, నల్ల నాగిరెడ్డి, గొల్లపల్లి మల్లేశం, విమలమ్మ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే తమ విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ మాట్లాడుతూ మండల పౌల్ట్రీ రైతుల విద్యుత్ కనెక్షన్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కావాలనే సెస్ వారు రాజకీయం చేస్తున్నారని అన్నారు.

# ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వపు హత్యనే

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రూప్ 2 విద్యార్థిని ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వపు హత్యనేనని చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ప్రవళిక అనే విద్యార్థినీ ఉద్యోగం రాకపోవడంతో ఆత్మహత్య చేసుకుందని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే అని అన్నారు. ఎందరో విద్యార్థుల హత్యలకు కారణం అయిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. 2009, 2014లో కరీంనగర్ ఎమ్మెల్యేగా మరోసారి ఎమ్మెల్సీగా ఓడి పోయిన చరిత్ర చల్మెడదని అన్నారు. ఆది శ్రీనివాస్‌ను విమర్శించే అర్హత చల్మెడకు లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించి, చల్మెడకు బుద్ధి చెప్తామన్నారు.

# ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నాయకులు గడప గడపకు ప్రచారం

– కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరు గ్యారెంటీలపై గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజల ను కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టాలని ప్రజలకు విన్నవించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మునిగల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, పరుశ రాములు, వెంకట్ రెడ్డి, తిరుపతి యాదవ్, భరత్, తిరుపతి, సాయి, కాంగ్రెస్ నేతలు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ మ్యానిఫెస్టో విడుదల

ఎండపల్లి,ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కెసిఆర్ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. బాణాసంచాలు కాల్చి పండ్లు, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ ఈ మేనిపెస్టోను ఇంటింటికి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ స్థాయిలో 50 వేల మెజార్టీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వచ్చే విధంగా పాటుపడతామని తెలియజేస్తూ మేనిఫెస్టో ఏదైతే పెట్టారో ఎన్నికల అనంతరం అవన్నీ ప్రజలకు వర్తింపజేసేలా అన్ని వర్గాల ప్రజలకు ఫలాలు అందే విధంగా ఉంటాయని తెలియచేయడం జరిగింది

## అగ్ని బాధితుడి కుటుంబానికి రూ.55 వేలు సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రానికి చెందిన మహంకాళి రాధాకృష్ణ కొంతకాలం నుండి చిన్న కిరాణం కొట్టు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, ఇటీవల అగ్ని ప్రమాదంతో కిరాణా షాప్ కాలిపోగా జగిత్యాలకు చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.55 వేలు సాయం అందించారు. సందర్బంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి చిరు సాయమందించడం ఒక బాధ్యతగా భావిస్తూ సాయమందించడం జరిగిందని, మరికొందరు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జగిత్యాల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు యెరవెల్లి సురేష్, వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కప్పల శ్రీకాంత్, ఎఫ్ఎంసిజి జిల్లా అధ్యక్షులు ఊటూరి నవీన్, గరిపెల్లి సంపత్, పాల్తెపు భూమేశ్వర్, ఉమ్మడి జిల్లా ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు



జె. సురేంద్రకుమార్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సంగనపట్ల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టో విడుదలపై పార్టీ నాయకుల సంబరాలు

వెల్గటూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి కూడా అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆదివారం తెలంగాణ భవన్‌లో ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్‌పార్టీ నాయకులు బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సిఎం కెసిఆర్ సారధ్యంలో రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపట్టి వాటిని అమలు చేశారన్నారు. సిఎంకెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలను అందుకొని సంతోషంగా ఉన్నారన్నారు. అందుకు అనుగుణం గానే కెసిఆర్ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే, తెల్ల రేషన్‌కార్డుదారులకు రూ.5 లక్షల జీవితభీమా, రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ.16000, వృద్దాప్య, ఆసరా పింఛన్ క్రమంగా 2016 నుండి ఐదు సంవత్సరాల్లో 5016, దివ్యాంగులకు రూ. 6016, రైతుబంధు సాయం పెంపు, అర్హులైన మహిళలకు రూ.3 వేలు భృతి, అర్హులైన పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15 లక్షలకు పెంపు, అగ్రవర్ణాల పేదల విద్యార్థులకు 119 రెసిడెన్షియల్ స్కూల్, అనాథలైన పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, పేదలకు ఇళ్ల స్థలాలు మేనిఫెస్టో చేర్చడం చరిత్రాత్మకం అన్నారు. రానున్న ఎన్నికల్లో 119



నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, గుండా జగదీష్, పోడేటి రవి, బిడారి తిరుపతి, కోలా చరణ్‌గౌడ్, కూనమల్ల లింగయ్య, బి.రామస్వామి, సర్పంచులు బోడకుంటి రమేష్, అనుమాల తిరుపతి, సంకోజి తిరుమలచారి, మోతుక్కూరి శేఖర్, ధర్మాజీ సతీష్, పూదరి రాజేంధర్, బత్తిని భరత్, శ్రీధర్, తనుగుల మల ్లేష్, క ోటయ్య, మధుకర్, మూగల సత్యం, బందెల నర్స య్య, మెరుగు అశోక్, గాజుల సుమన్, బచ్చల కుమార్, శివరాజం, దావుల లక్ష్మణ్, కుంటాల రాజు, ఎండి రహీం, శ్రీకాంత్, ఎర్రం రాము, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా చిన్ననాటి మిత్రులు

ధర్మపురి,ప్రభాతవార్త :



ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంతో ఉపాధి కోల్పోయిన అగ్ని బాధితుడి కుటుంబానికి తన చిన్ననాటి స్నేహితులు రూ.1.13 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన మహంకాళి రాధాకృష్ణ గత కొన్ని సంవత్సరాల నుండి తాను ఉంటున్న చిన్న ఇంట్లోనే ఓ కిరాణా కిట్టు నిర్వహిస్తూ భార్య ఇద్దరు పిల్లల్ని పోషిస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో కిరాణా కొట్టు పూర్తిగా కాలిపోవడంతో ఉపాధి కోల్పోయాడు. దాంతో తన చిన్ననాటి మిత్రులు స్పందించి ఆపదలో ఉన్న తోటి మిత్రునికి సాయం అందించాలనే ఉద్దేశంతో చేయూత నివ్వడానికి ముందుకు వచ్చారు. మిత్రులందరు కలిసి రూ.1.13 లక్షలు పోగుచేసి రాధాకృష్ణ ఇంటికివెళ్లి విరాళంకు సంబంధించి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు, బద్రీనాథ్, జిఎల్ కు మా ర్, మ ేవాష్, రమేష్, ప్రసాద్, సతీష్, లక్ష్మణ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా నవరాత్రోత్సవాలు ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఆదివారం దసరా నవరాత్రి ఉత్స వాలను వైభవంగా ప్రారంభించారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో అర్చకులు, వేద పండితులు ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలశస్థాపనలు, విశ్వక్షేన పూజలు, దీపారాధనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి చతుషష్టి పూజ, కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించగా అమ్మవారు శైలపుత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో ఇట్టి ఉత్స వాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ఎండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎస్ఎస్‌సి బ్యాచ్ 1990-91 ఆదివారం రాజారాంపల్లి ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనం ద రావు, రాజేశ్వరరావు, చిలుకలయ్య, రామ్‌రెడ్డి ఉపాధ్యాయులు హాజరు అయినారు. ఆనాటి విద్యార్థిని, విద్యార్థులు హాజరై వారి వారి జ్ఞాపకాలు చిలిపి చేష్టలు, గుర్తుచేసుకొన్నారు. గురువులు తిట్లు, దండనలు, గుర్తు చేసుకున న్నారు. ఈ కార్యక్రమంలో 1991 బ్యాచ్ నుండి ఇద్దరు సర్పంచులుగా పని చేసినవారు ఉన్నారు. ఏ గంగాధర్, ఎండపల్లి మాజీ సర్పంచ్ 2013 నుండి 2018 వరకు, రెడ్డిమల్ల సత్యం, పాతగూడూర్ మాజీ సర్పంచ్ 2001 నుండి 2006 వరకు పనిచేశారు. 1990-91 నుండి ఇప్పటి వరకు కలుసుకొని వారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిన విద్యార్థులు ఎమ్‌డి అభి, అంజి, డి. మల్లేషం, ఎం. మనోహర్‌రెడ్డి, గంగాధర్, దేవేంధర్, నవీన్, రామచ ందర్, అంజి, డి. గంగయ్య, సంతోష్, భవాని, శైలజ, బి. అశోక్, గంగజమున, లక్ష్మి, శైలజ, సపియ, గట్టు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శివరాత్రి ఉత్సవాలకు 21 కిలోల లడ్డు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాలలో జరిగే దేవి నవరాత్రి ఉత్స వాలకు జగిత్యాల రూరల్ మండలం ఉత్స వాలకు గ్రామానికి చెందిన స్వశక్తి సంఘ సభ్యురాలు, ధనలక్ష్మి, హోంఫుడ్ యూనిట్ సభ్యురాలు భారతపు శ్యామల 21 కిలోల లడ్డును తయారు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో దేవి నవరాత్రి ఉత్స వాలకు ఒక దాత ఈ లడ్డును చేయించారని, అతి నాణ్యతతో ఇట్టి లడ్డును తయారు చేయడం జరిగిందని, మా యూనిట్ ద్వారా నాణ్యమైన పిండి వంటలు వినియోగదారుల అభిరుచి ప్రకారం చేసి ఇవ్వడం జరుగుతుందని, నన్ను ప్రోత్స హిస్తున్న అధికారులకు, వినియోగ దారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా పలువరు మహిళ సంఘ సభ్యులు ఆమెకు అభినందనలు తెలపడం జరిగింది.

# బిఆర్ఎస్ మేనిఫెస్టో సంబురాలు

ముత్తారం, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు 6వేల రూపాయల పెన్షన్, ఆసరా ఫెన్షన్ 5వేలకు పెంపు, రైతు బంధు 16వేలకు పెంపు, సౌభాగ్య లక్ష్మి పథకం కింద 3వేల రూపాయలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్, అగ్ర వర్ణ పేదలకు నియోజక వర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్, పేదలకు మరో లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్లు, స్వశక్తి వమిళాగ్రూప్‌లకు భవనాలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి 5లక్షల బీమా, జర్నలిస్టులకు ప్రత్యేక హెల్త్ స్కీం, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15లక్షలకు పెంపు, తెలంగాణ అన్నపూర్ణ పథకం, సన్న బియ్యం పంపిణీ, గిరిజనేతరులకు పోడు పట్టాలు పంపిణీ ఇలా అనే కార్యక్రమాలను సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ మెనిఫెస్టోలో చేర్చారని, ఇది ప్రజా ఆమోద్య యోగ్యమైన మేనిఫెస్టో అని అన్నారు. ఈ మేనిఫెస్టోలో బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో ఛైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు మేడగోని సతీష్, ముత్తారం మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి తిత్తుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సతీష్, సింగల్ విండో ఛైర్మన్ రాజిరెడ్డి, నాయకులు చెలుకల అశోక్ యాదవ్, మధూకర్ తదితరులున్నారు.



# వృద్ధాశ్రమానికి రూ.16 వేలు అందజేత

**సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తాం**

**రిటైర్డ్ టీచర్ మామిడాల చంద్రయ్య,పాపవ్వ దంపతులు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ గుట్టరాజేశ్వర స్వామి గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో వున్న శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న అనాథ పిల్లల ఆశ్రమానికి పలువురు దాతలు ఆర్ధిక సాయం అందజేశారని ఆదివారం ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్ తెలిపారు.జగిత్యాల పట్టణంలో కృష్ణానగర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ మామిడాల చంద్రయ్య,పాపవ్వ దంపతులు రూ.12 వేలు అందజేశారు.అలాగే ఆశ్రమ భవన నిర్మాణానికి శివవీధికి చెందిన రిటైర్డ్ ఎల్ఐసి ఉద్యోగి సామ ప్రసాద్ రూ.4 వేలు విలువ గల సిమెంట్ బస్తాలు అందజేశారు.ఈ సందర్భంగా దాత మామిడాల చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రూ.12 వేలు చొప్పున మేము బతికి ఉన్నంత కాలం విరాళంగా అందజేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొంతమంది కన్న తల్లిదండ్రుల బాగోగులు చూడకుండా పట్టించుకోవడం లేని ఈ రోజుల్లో ఆశ్రమం నిర్వహిస్తున్న శివశంకర్ ధన్యులని అభినందించారు.ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీ నివాస్,శ్రీలత,ఆధ్య,దీక్ష,బాపురెడ్డి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేనిఫెస్టో విడుదలపై బిఆర్ఎస్ పార్టీ సంబరాలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బిఆర్ఎస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విడుదల చేసిన మేనిఫెస్టో సబ్బండ వర్గాలకు లబ్ది చేకూర్చే విధంగా ఉందన్నారు.మానవీయ కోణంలో ఆలోచించే మహోన్నత వ్యక్తి కెసిఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంఛ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో ఛైర్మన్ మేనేని రాజనర్సింగరావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,నసీరుద్దీన్,అంకం రాజేశం,కొడిమ్యాల పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,వివిధ గ్రామాల సర్పంచులు స్వామి రెడ్డి,పిల్లి మల్లేశం,ఏగుర్ల తిరుపతి,ఎంపిటిసి ఊట్కూరి మల్లారెడ్డి,సామల లక్ష్మణ్,నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి,సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,బొడ్డు రమేష్,గంగుల మల్లేష్‌యాదవ్,సతీష్,అక్బర్,కాయిత రాజు,మొగిలి రాకేష్,కోలాపురం రమేష్,పర్లపల్లి ప్రభుదాస్,మొగిలిపాలెం రమేష్,బైరి వెంకటేష్,రాచకొండచంద్రమోహన్,ఒడ్నాల సాగర్, దేవయ్య ,సురేంధర్, నరేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బాణసంచా కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో చూస్తే పేద ప్రజలకు,రైతులకు,పెన్షన్ దారులకు,పాత్రికేయులకు ఎంతో ఉపయోగంగా ఉందని గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకలు,కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో వివరలు ఇలా ఉన్నాయి.వికలాంగుల పెన్షన్ రూ.4 వేల నుండి 6 వేలకు,రైతుబంధు పథకం ఎకరానికి రూ.10 వేల నుండి 16 వేల వరకు,అనగా మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12 వేల చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16 వేల ఇస్తారు.అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3 వేలు,అర్హులైన లబ్దిదారులకు,అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు రూ.400లకే గ్యాస్ సిలిండర్,జర్నలిస్టులకు ఏ ఆసుపత్రికి వెళ్లినా ఉచిత వైద్యం అందేలా చేస్తారు.ప్రభుత్వం ఆసుపత్రిలో బిల్లులు కడుతుంది కెసిఆర్ ఆరోగ్య రక్ష పేరుతో జర్నలిస్టులకు రూ.15 లక్షల వరకు వైద్యం,అగ్రవర్ణ పేద పిల్లలకు 119 గురుకుల పాఠశాలలు ఏర్పాటు,అసైన్డ్ భూములకు ఆంక్షలను ఎత్తివేసి అమ్మకం హక్కులు కలిగించడం,ఈ మ్యానిఫెస్టో ద్వారా బడుగు బలహీన వర్గాలకు విద్య,వైద్యం,రైతులకు,పాత్రికేయులు కెసిఆర్‌ను గుర్తుంచుకునే విధంగా ఉందని,సిఎం కెసిఆర్‌కి,మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపి,నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొస్కుల జలేంధర్,ఎంపిపి నక్క శంకర్,ఎఎంసి ఛైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,ప్యాక్స్ ఛైర్మన్ చందోలి వెంకటమాధవరావు,ఎఎంసి వైస్ ఛైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,ప్యాక్స్ వైస్ ఛైర్మన్‌లు నవ్వ తిరుపతి,రెవెళ్ల సత్తన్న,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మారంపెల్లి బాబు,చౌటపల్లి తిరుపతి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పట్టణ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎరవేని రమేష్,యూత్ కన్వీనర్ రావ ఎచంద ర్‌రెడ్డి, సర్పం చ్ లు ,ఎంపిటిసిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కవ్వంపల్లికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మానకొండూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్ధిగా కాంగ్రెస్ అధిష్టానం కవ్వంపల్లికి టికెట్ కేటాయింన సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరటం కాయమని అన్నారు.కవ్వంపల్లికి టికెట్ రావటంతోబీఆర్ఎస్‌క కు నిద్రపట్టడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆశిక్ పాషా,మామిడి అనిల్ ,రవి తదితరులు పాల్గోన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



బీచేసర్ఎస్ పార్టీ అధినేత,సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించిన సందర్బంగా మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం మండలశాఖ ఆద్వర్యంలో రాజీవ్‌రహదారిపై టపకాయలు కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జురుపుకున్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి మేనిఫెస్టో తయారు చేయడం హర్షనీయమనీ పార్టీ మండల అద్యక్షులు రావుల రమేష్ అన్నారు.కాంగ్రెస్ హయంలో రెండు వందలు ఉన్న పెన్షన్ నేడు రూ.5-6వేలు కానున్నదని...వృద్దులకు ఎంతో భరోసా కలగనున్నదన్నారు.రేషన్ కార్డు కలిగిన పేదలకు కేసీఆర్ భీమా,రైతు బంధు రూ.16వేలు పెంచడం,అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రూ.400 కే గ్యాస్ సిలిండర్,కల్యాణ లక్ష్మీ మహిళా సంక్షేమానికి అద్భుతమైన మేనిఫెస్టోతో..ఇప్పటికి ప్రగతిలో ఉన్న తెలంగాణ రాష్ట్రం మరోసారి సీఎం కేసీఆర్ సారధ్యంలో మరింత అభివృద్ది జరుగనుండడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ,నాయకులు దుండ్ర రాజయ్య,పాశం అశోక్ రెడ్డి,పొన్నం అనిల్ గౌడ్,మాతంగి లక్ష్మన్,బేతిశ్రీనివాస్‌రెడ్డి,వేల్పుల మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

# ముత్తారం యువత ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్టాపన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని భక్తాంజనేయ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో దేవీ శరణ్నవరాత్రుత్సవాల్లో భాగంగా ముత్తారం మండల యువత ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవీ అవతరాంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు

- కొలువుదీరిన శ్రీ గాయత్రి దుర్గాదేవి
- మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషదారణ - నృత్య ప్రదర్శన



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని ఆధ్వర్యంలో శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రి దుర్గాదేవి శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం అంగరంగ వైభవంగా జిల్లా కేంద్రంలో అమ్మవారి విగ్రహాన్ని అంగడి బజార్ నుండి డప్పుచప్పులు, చిన్నారుల వేషదారణలతో అమ్మవారి ఊరేగింపు ప్రారంభమై స్థానిక తహశీల్ చౌరస్తా నుండి, రాం బజార్, యావర్ రోడ్డు, మీదుగా మార్కండేయ దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులతో వివిధ వేషదారణ, మహిళలు మంగళ హారతులతో, విద్యార్థులు కోలాటాలు ఆడుతూ నృత్యాలు సందడి చేశారు. బతుకమ్మ ఆటపాటలతో చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో భవాని దీక్షపరుల మధ్యన అంగరంగ వైభవంగా శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం దేవాలయంలో పూజ కార్యక్రమాలలో భాగంగా మహా గణపతి పూజ, కార్యక్రమంలో భాగంగా మహా గణపతిపూజ, పుణ్యా వాచనం, నవగ్రహ, యోగిని, వాస్తు క్షేత్ర పాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపన, అష్టాదశ శక్తి పీఠ కలశ స్థాపన, అఖండ దీపస్థాపన, రక్షాబంధనం, పంచగవ్య ప్రశనం, మాలాధారణం, మహాపూజ, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం నిత్యపూజ, అంకురారోపణ, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ, అల్పాహారం నిర్వహించారు. నవరాత్రోత్సవాలను వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, నిర్వాహకులు, పద్మశాలి సేవా సంఘం నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అంజన్న సన్నిధీలో ముడుపు కట్టిన పొన్నం



**మల్యాల, ప్రభాత వార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని హుస్నాబాద్ నియోజకవర్గంలో తాను విజయం సాధించాలని కోరుకుంటూ మాజీ ఎంపి కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్ ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధీలో ముడుపు కట్టారు. ఆదివారం ఆయన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్ర వాహనాన్ని స్వామివారి సన్నిధీలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్ తో పాటు మల్యాల మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనాలపై శ్రీవారు



**కోరుట్ల, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో స్వామి వారు స్థానిక అష్టలక్ష్మీ ఆలయంలో స్వామి వారు సూర్య ప్రభ వాహనాలపై ఊరేగారు. స్వామి వారు రథయాత్రకు పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పుర వీధుల గుండా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అష్టలక్ష్మీ ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం ఆలయంలో దసరా నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూమారెడ్డి, అంజయ్యగౌడ్, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, మహేష్, వెంకట్రాములు, సురేష్, చిలుక గంగాధర్, రమేష్, కిరణ్, సతీష్, భూమయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా కదలండి... కష్టపడి పని చేయండి

- కారు గుర్తు గెలుపునకు కృషి చేయండి
- బిఆఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి వినోద్ కుమార్



**వేములవాడ, ప్రభాతవార్త:** ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా ముందుకు కదలాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి బోయినిపల్లి వినోద్ కుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం రాత్రి వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వినోద్ కుమార్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎన్నికలకు సమయం తక్కువ ఉన్నందున ప్రచారంలో వేగం పెంచాలని, అధిష్టానం ఆదేశాల మేరకు అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తూ, ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లి నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రతీ ఒక్కరూ మనస్ఫూర్తిగా కష్టపడితే కారు జోరును ఆపడం ఎవరి వల్ల కాదని, ప్రచారంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెనువెంటనే అధిష్టానం దృష్టికి తీసుకు రావాలని, అందరూ కలిసి కష్టపడిపిన చేయడంలో మాత్రం ఎలాంటి లోటు పాట్లు జరగకూడదని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్కె ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, నాయకులు రాఘవ రెడ్డి, యాచమనేని శ్రీనివాస రావు, హరి చరణ్ రావు, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, నామాల లక్ష్మీరాజం, కట్కూరి శ్రీనివాస్, గూడూరి మధు, గోపు బాలరాజ్, వెంగల శ్రీకాంత్ గౌడ్‌లతోపాటు ఇతర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతుల ప్రత్యేక పూజలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేవీ శరణ్నవరాత్రుత్సవాల్లో భాగంగా గోదావరిఖని జవహార్‌నగర్‌లోని జయ దుర్గా దేవి ఆలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ యేడు దేవీ శరణ్నవరాత్రుల్లో భాగంగా ఇక్కడి ఆలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రానున్న ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని, మూడవ సారి సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రిగా గెలుపొందాలని, మరోసారి ధర్మపురిలో తనకు విజయం వరించాలని వేడుకున్నారు.

# బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో.. అంబరాన్నంటిన సంబరాలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత మూడోసారి జరగబోతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో మళ్లి తెలంగాణ ప్రజానికాన్ని ఆకర్షించడానికి మేధావి వర్గాలు భావించిన విధంగానే ప్రతిపక్షాల ఆలోచనకు చిక్కని సంక్షేమ పథకాలను ప్రజలకు వరాలుగా వెదజల్లారు. ఆదివారం హైద్రాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించిన 2023 ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉన్నదని, బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణాలకు సైతం సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించడంతో ఆదివారం సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి చేసుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. జమ్మికుంట గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటిల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసారు. హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో మున్సిపల్ చైర్మన్ గందె రాదిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, దేశిని కోటిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 10లక్షల కుటుంబాలలో 93లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన వారు ఉన్నారని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతు భీమాలాగా, కేసిఆర్ భీమా.. ఆ ఇంటికి ధీమా ప్రవేశపెట్టడం హర్షణీయం అన్నారు. ఇక నుండి ఎన్నికల తర్వాత రేషన్ కార్డులు కల్గిన కుటుంబాలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ చేస్తానని ముఖ్యమ ంత్రి కేసిఆర్ ప్రకటించడం హర్షణీయం అన్నారు. సబ్బండ వర్గాల ప్రజలను, రైతాంగాన్ని చేతి వృత్తుల వారిని, అగ్రవర్ణాలలోని పేద పిల్లలకు 119 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం శుభాషిచకం అన్నారు. రైతుబంధు పథకం కింద ఎకరానికి 10వేల రూపాయలు ఇస్తున్న ఈ తరుణంలో దానిని 16వేల చేయడం రైతుల కళ్లల్లో ఆనందం వెల్లువిరుస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, రేపు జరిగే ఎన్నికలలో మూడోసారి విజయం సాధించి హైట్రిక్ ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బాధ్యతలు చేపడతారని రాజేశ్వర్‌రావు, కోటిలు జోస్యం చెప్పారు. దక్షణ భారతదేశంలోని రాష్ట్రాలలో ఇంత వరకు ఏ రాష్ట్రంలో కూడా ఏకదాటిగా మూడుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ లేదని, ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ చరిత్ర సృష్టించబోతున్నదని రాజేశ్వర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పొనంటి సంపత్, జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు జమీర్, ఫసీ, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రవర్తన నియమావళి

# దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమమును ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో అమలులో ఉన్నందున ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమమును జిల్లాలో ఎన్నికల కోడ్ ముగింసేంతవరకు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.